ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -113 | పేజీలు - 08 | వెల - 03/- | సోమవారం 4 ఆగస్టు 2025



## తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన మెగాస్టార్

హైదరాబాద్‌లోని సీఎం నివాసంలో జరిగిన సమావేశం

మర్యాదపూర్వక భేటీ అని సీఎం కార్యాలయం వెల్లడి

భేటీ వీడియోను 'ఎక్స్'లో పోస్ట్ చేసిన సీఎంఓ

తెలుగు సినీ కార్మికుల్ సమ్మె పిలుపు నేపథ్యంలో ప్రాధాన్యత

పరిశ్రమ సమస్యలపై చర్చించారనే ఊహాగానాలు

**హైదరాబాద్ ఆగస్టు 3 (రిపబ్లిక్ న్యూస్)**
టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిశారు. జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో ఈ భేటీ జరిగింది. చిరంజీవి మర్యాదపూర్వకంగా సీఎంతో సమావేశమై మాట్లాడారంటూ సీఎంఓ కార్యాలయం ఈ భేటీకి సంబంధించిన వీడియోను 'ఎక్స్' ప్లాట్‌ఫారమ్‌లో పోస్టు చేసింది. కాగా, చిత్ర పరిశ్రమలోని సమస్యలపై చర్చించేందుకు సీఎం రేవంత్ రెడ్డిని చిరంజీవి కలిశారనే ప్రచారం జరుగుతోంది. తాజాగా, తెలుగు సినీ కార్మికుల ఫెడరేషన్ సమ్మెకు పిలుపునిచ్చిన సమయంలో ఈ భేటీ జరగడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# క్వారీలో ఘోరం..

## బండరాళ్లు పడి ఆరుగురు మృతి





బాపట్ల జిల్లా బల్లికురవ క్వారీలో ఘోర ప్రమాదం

పనిచేస్తుండగా కూలిన రాళ్లు..

కార్మికులు దుర్మరణం

ప్రమాదంలో పలువురికి తీవ్ర గాయాలు

క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశం

ప్రమాదంపై సమగ్ర విచారణ జరపాలని అధికారులకు సూచన

**బాపట్ల ఆగస్టు 3 (రిపబ్లిక్ న్యూస్)**
బాపట్ల జిల్లా బల్లికురవలో ఆదివారం ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. గ్రానైట్ క్వారీలో బండరాళ్లు మీద పడడంతో ఆరుగురు కార్మికులు దుర్మరణం పాలయ్యారు. పదహారు మంది కార్మికులు క్వారీలో పని చేస్తుండగా అకస్మాత్తుగా బండరాళ్లు కిందపడ్డాయని ప్రత్యక్షసాక్షులు తెలిపారు. మిగతాది 2లో...



## త్వరలోనే సింగపూర్ పర్యటన ఫలితాలు

ఆంధ్రప్రదేశ్ పై గత ఐదు సంవత్సరాలుగా ఉన్న వ్యతిరేకత తొలిగిపోయింది

5 సంవత్సరాల లోపల 20 లక్షల ఉద్యోగాల కల్పన

పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్

2లో.

## లిక్కర్ కేసు ఓ కట్టుకథ..

### రూ.2000 నోట్ల వీడియోతో కుట్ర బట్టబయలు: అంబటి రాంబాబు

అసలు ఉనికిలోనే లేని లిక్కర్ కేసును సృష్టించారని అంబటి ఆరోపణ

వైసీపీ నేతలను వేధించడానికే ప్రభుత్వం కుట్ర చేస్తోందని విమర్శ

చెవిరెడ్డి అనుచరుడిదంటూ ప్రచారంలో ఉన్న వీడియోపై కీలక వ్యాఖ్యలు

రూ.2000 నోట్ల వీడియోతో కేసును పక్కదారి పట్టిస్తున్నారని ఫైర్

ఏసీబీ కోర్టు ఆదేశాలతో చంద్రబాబు సిట్ కుట్ర బయటపడిందన్నారు

సీజ్ చేసిన నగదును పరిశీలిస్తే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని వెల్లడి



2లో.

## ఆ డబ్బు లెక్కలు చూసింది జగన్ అనుచరుడే!

### మంత్రి సత్యకుమార్

జైలుకు వెళ్లాల్సి వస్తుందనే భయంతోనే జగన్ సానుభూతి డ్రామా

మద్యం కుంభకోణం డబ్బు బయటపడుతోందని సత్యకుమార్ వ్యాఖ్యలు

డబ్బు లెక్కలు చూసిన వ్యక్తి జగన్‌కు అత్యంత సన్నిహితుడు కాదా? అని ప్రశ్న



2లో.

## బీఆర్ఎస్ ప్రభుత్వం రేషన్ కార్డు లు పంపిణి లో విఫలం



2లో.

కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై క్యాబినెట్ లో జ్యుడీషియల్ రిపోర్ట్

మంత్రులు అడ్లూరి,ఉత్తమ్,తుమ్మల, పొన్నం

## శ్రీశైలం గేట్లు మూసివేత

### ఎగువ నుంచి తగ్గిన వరద ప్రవాహం

నంద్యాల, **ఆగస్టు 3 (రిపబ్లిక్ న్యూస్)**
ఎగువ నుంచి శ్రీశైలం డ్యాంకు వరద ప్రవాహం తగ్గింది. దీంతో జలాశయంలోని అన్ని గేట్లను ఆదివారం మూసేశారు. జూరాల, సుంకేసుల నుంచి 1,26,420 క్యూసెక్కుల వరద శ్రీశైలంలోకి వస్తోంది. కుడి, ఎడమ జల విద్యుత్ కేంద్రాల్లో విద్యుదుత్పత్తి ద్వారా 66,297 క్యూసెక్కుల నీటిని నాగార్జునసాగర్‌కు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా, ప్రస్తుతం 882.10 అడుగులకు చేరింది. 199.27 టీఎంసీల నీరుంది.



## బీఆర్ఎస్‌లో తారాస్థాయికి చేరిన విభేదాలు



### కవిత, జగదీశ్ రెడ్డి మధ్య మాటల తూటాలు!

మాజీ మంత్రి జగదీశ్ రెడ్డిపై ఎమ్మెల్సీ కవిత తీవ్ర స్థాయిలో విమర్శలు

జగదీశ్ రెడ్డి ఓ 'లిల్లిపుట్' అని, కేసీఆర్ లేకపోతే ఆయనెవరని వ్యాఖ్య

తనపై కొందరు పార్టీ నేతలే కుట్ర చేస్తున్నారని కవిత ఆరోపణ

కవిత వ్యాఖ్యలకు జగదీశ్ రెడ్డి ఘాటుగా బదులు, సెటైర్లు

కేసీఆర్ శత్రువుల మాటలను కవిత వాడుతున్నారని జగదీశ్ రెడ్డి ఆరోపణ



2లో.

ప్రజా రిపబ్లిక్ దిన పత్రిక
ప్రతి అక్షరం ప్రజల కోసం
కళారాధన
ప్రజా సమస్యలను అక్షర సత్యాలతో వెలుగులోకి తీసుకొని వచ్చి పరిష్కారానికై
నిత్యం పోరాటం చేస్తూ ప్రజల మన్ననలు పొందుతూ దినదినాభివృద్ధి చెందుతున్న
ప్రజలందరి పత్రిక ప్రజా రిపబ్లిక్ కు
3వ వార్షికోత్సవ శుభాకాంక్షలు



డా॥శ్రీ.జి.రవికృష్ణ గారు
ఐఎమ్ఎ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు
కళారాధన ప్రధానకార్యదర్శి
నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు.

# బీఆర్ఎస్‌లో తారాస్థాయికి చేరిన నేతల మధ్య విభేదాలు

## కవిత, జగదీశ్ రెడ్డి మధ్య మాటల తూటాలు!

**హైదరాబాద్ ఆగస్టు 3 (రిపబ్లిక్ న్యూస్)**

బీఆర్ఎస్ పార్టీలో అంతర్గత విభేదాలు మరోసారి భగ్గుమన్నాయి. పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుమార్తె, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిపై పరోక్షంగా విరుచుకుపడ్డారు. జగదీశ్ రెడ్డిని 'లిల్లిపుట్' అంటూ సంబోధించిన కవిత, కేసీఆర్ నీడలో బతికే ఆయనకు సొంత అస్తిత్వం లేదని ఘాటు వ్యాఖ్యలు చేశారు. దీనిపై జగదీశ్ రెడ్డి కూడా అంతే స్థాయిలో స్పందిస్తూ సెటైరికల్ కౌంటర్ ఇచ్చారు.ఆదివారం మీడియా సమావేశంలో మాట్లాడిన కవిత, తనపై కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేస్తున్న అనుచిత వ్యాఖ్యల వెనుక బీఆర్ఎస్‌లోని కొందరు ముఖ్య నేతల హస్తం ఉందని సంచలన ఆరోపణలు చేశారు. "పార్టీలోని ఒక అగ్రనేత ప్రోద్బలంతోనే నాపై ఇలాంటి వ్యాఖ్యలు చేయిస్తున్నారు. అందుకే బీఆర్ఎస్ నేతలు ఎవరూ దీనిపై మాట్లాడటం లేదు" అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. జగదీశ్ రెడ్డిని ఉద్దేశిస్తూ, "కేసీఆర్ అనే నీడ లేకపోతే మీరెవరు? నల్గొండ జిల్లాలో పార్టీని నాశనం చేశారు. తర్వాత పార్టీలో చేరిన ఓ చిన్న నేత కూడా నా విశ్వసనీయతను ప్రశ్నించే స్థాయికి వచ్చారు" అని మండిపడ్డారు.తనను ఒంటరిని చేసి, పక్కన పెట్టాలని చూస్తున్నారని, అయితే కర్మ సిద్ధాంతాన్ని నమ్ముతానని, చేసిన వారికి తగిన ఫలితం దక్కుతుందని కవిత అన్నారు. కొద్ది నెలల క్రితం కేసీఆర్‌కు రాసిన లేఖ లీక్ అయిన నాటి నుంచి కవిత అసంతృప్తితో ఉన్న విషయం తెలిసిందే. "కేసీఆర్ ఒక దేవుడు, కానీ ఆయన చుట్టూ రాక్షసులు చేరారు" అని ఆమె గతంలో చేసిన వ్యాఖ్యలను ఈ సందర్భంగా గుర్తుచేశారు.

**కవిత వ్యాఖ్యలపై జగదీశ్ రెడ్డి స్పందన**

కవిత చేసిన తీవ్ర వ్యాఖ్యలపై మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి కూడా ఎక్స్ వేదికగా ఘాటుగా స్పందించారు. "నా ఉద్యమ ప్రస్థానానికి సంబంధించి కవితమ్మకు ఉన్న జ్ఞానానికి నా జోహార్లు. కేసీఆర్ శత్రువులైన రేవంత్, రాధాకృష్ణ లాంటి వారు నా గురించి మాట్లాడిన మాటల్ని ఆమె మరొక్కసారి వల్లె వేసేందుకు చేసిన ప్రయత్నానికి నా సానుభూతిని తెలియజేస్తున్నా" అంటూ ఆయన వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

# క్వారీలో ఘోరం..

ప్రమాద వివరాలు తెలిసిన వెంటనే సీఎం చంద్రబాబు స్పందించారు. కార్మికులు మృతి చెందడం పట్ల ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై సంబంధిత అధికారులతో మాట్లాడిన ఆయన, ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీశారు. గాయపడిన వారికి తక్షణమే అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులను సీఎం ఆదేశించారు. అదే సమయంలో, ఈ ప్రమాదం జరగడానికి దారితీసిన పరిస్థితులపై సమగ్ర విచారణ జరిపి, నివేదిక సమర్పించాలని సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠినమైన భద్రతా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు.

# ఆ డబ్బు లెక్కలు చూసింది జగన్ అనుచరుడే!

## మంత్రి సత్యకుమార్

ఏపీ లిక్కర్ స్కాంతో సంబంధం ఉందని భావిస్తున్న డబ్బు లెక్కిస్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. దీనిపై ఏపీ వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ స్పందించారు. తిరుపతిలోని బీజేపీ కార్యాలయంలో ఆదివారం నాడు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జగన్ పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వైసీపీ హయాంలో జరిగిన వేల కోట్ల మద్యం కుంభకోణానికి సంబంధించిన డబ్బు ఇప్పుడు ఒక్కొక్కటిగా బయటపడుతోందని, ఆ కుంభకోణం ఆర్థిక లావాదేవీలన్నీ పర్యవేక్షించింది మాజీ ముఖ్యమంత్రి జగన్ అనుచరుడేనని ఆరోపణలు చేశారు. "ఆ డబ్బు లెక్కలు చూసిన వ్యక్తి జగన్‌కు అత్యంత సన్నిహితుడు కాదా?" అని సూటిగా ప్రశ్నించారు. మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ, "గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం మద్యం ద్వారా ప్రజల రక్తాన్ని పీల్చి, వేల కోట్లు కొల్లగొట్టింది. ఆ అవినీతి సొమ్ము ఇప్పుడు వెలుగులోకి వస్తోంది. ఈ కేసులో ప్రధాన సూత్రధారి ఒక్కరే. చట్టం తనపని తాను చేసుకుపోతుంది. త్వరలోనే అసలు దోషులెవరో ప్రజల ముందు నిలబెడతాం. కానీ, ఏ పాపం ఎరగనట్టు, తమకు ఏమీ సంబంధం లేనట్టు వైసీపీ నేతలు నాటకాలు ఆడుతున్నారు" అని ఎద్దేవా చేశారు.జగన్ కు జైలు భయం పట్టుకుందని, అందుకే ప్రజల సానుభూతి పొందేందుకు కొత్త డ్రామాలకు తెరలేపారని మంత్రి ధ్వజమెత్తారు. "తనపై తానే దాడులు చేయించుకోవడం, ఇప్పుడు పోలీసు వ్యవస్థను కించపరిచేలా మాట్లాడటం వంటి చర్యలన్నీ ఆ భయంలోంచి పుట్టినవే. రాబోయే రోజుల్లో తన అవినీతి బాగోతాలు బయటపడి మళ్లీ జైలుకు వెళ్లాల్సి వస్తుందనే ఆందోళన ఆయన మాటల్లో స్పష్టంగా కనిపిస్తోంది" అని అన్నారు.

## లిక్కర్ స్కామ్ విచారణలో స్పీడ్ పెరిగింది: అనిత



శ్రీకాకుళం, **ఆగస్టు 3 (రిపబ్లిక్ న్యూస్)**

రాష్ట్రంలో లిక్కర్ స్కామ్‌పై విచారణలో స్పీడ్ పెరిగిందని హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. ఆదివారం ఆమె శ్రీకాకుళం జిల్లాలో అరసవల్లి శ్రీసూర్యనారాయణస్వామి, శ్రీకూర్మనాథస్వామి ఆలయాలను దర్శించుకున్నారు. అరసవల్లిలో మంత్రి మాట్లాడుతూ "ఏడాది కాలంలో పోలీసు వ్యవస్థలో ఎన్నోమార్పులు తెచ్చాం. గత ప్రభుత్వ పాలనలో వ్యవస్థలన్నీ నిర్వీర్యమయితే.. పోలీసు వ్యవస్థతోపాటు ఇతర వ్యవస్థల్లోనూ సంస్కరణలు తెచ్చాం. రాష్ట్రాన్ని గంజాయి రహిత ఏపీగా మార్పు చేసేందుకు 'ఈగల్ టీమ్'ను తీసుకువచ్చాం. మహిళల భద్రత కోసం శక్తి యాప్‌ను ప్రవేశపెట్టాం. పోక్సో కేసుల విషయాల్లో కన్విక్షన్ రేటు పెరిగింది. ఆరు నెలల్లోనే విచారణ పూర్తయి.. శిక్షలు పడుతున్నాయి. లిక్కర్ స్కామ్‌లో చట్టం తన పని తాను చేసుకుపోతుంది" అని అన్నారు

# ఐటీ లో కొలువుల్లేవ్

## 7 త్రైమాసికాలుగా ఇదే పరిస్థితి

## రిక్రూట్‌మెంట్ సంస్థ క్వెస్ కార్ప్ వెల్లడి




న్యూఢిల్లీ: దేశీయ ఇన్ఫర్మేషన్ అండ్ టెక్నాలజీ (ఐటీ) సంస్థల్లో నియామకాలు పూర్తిగా నిలిచిపోయాయి. గడచిన 6-7 త్రైమాసికాలుగా పలు ఐటీ కంపెనీలు నియామకాలను దాదాపు పక్కనబెట్టినట్లు రిక్రూట్‌మెంట్ సేవలందించే క్వెస్ కార్ప్ సంస్థ వెల్లడించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబరుతో ముగిసే ద్వితీయ త్రైమాసికంలోనూ ఇదే పరిస్థితి కొనసాగనుందని తెలిపింది. ప్రస్తుతం ఐటీ నిపుణుల డిమాండ్‌లో దాదాపు 73 శాతం గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లు (జీసీసీ), నాన్ ఐటీ కంపెనీల నుంచే వస్తోంది తప్ప.. ఐటీ కంపెనీల నుంచి పెద్దగా లేదని క్వెస్ కార్ప్ సీఈఓ,ఈడీ గురుప్రసాద్ శ్రీనివాసన్ చెప్పారు. సేవలపై ఎక్కువగా ఆధారపడిన ఐటీ కంపెనీలైతే గత ఆరేడు త్రైమాసికాలుగా నియామకాలను పూర్తిగా నిలిపివేసాయని ఆయన తెలిపారు. కొన్ని ఐటీ సేవల కంపెనీలైతే ఉన్న ఉద్యోగులకే ఇక సెలవు అని చెబుతున్నాయి. జీసీసీలు, నాన్ ఐటీ కంపెనీలు కూడా ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ రంగాల్లో నైపుణ్యాలు ఉన్న ఉద్యోగులనే ఎక్కువగా నియమించుకుంటున్నాయని శ్రీనివాసన్ తెలిపారు.

# బీఆర్ఎస్ ప్రభుత్వం రేషన్ కార్డు లు పంపిణి లో విఫలం

## కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై క్యాబినెట్ లో జ్యుడీషియల్ రిపోర్ట్

## మంత్రులు:- అడ్లూరి,ఉత్తమ్,తుమ్మల, పొన్నం - మండలంలో ఐటిఐ కళాశాలకు శంకుస్థాపన





**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ఆగస్టు 3 (రిపబ్లిక్ న్యూస్)**

పెద్దపల్లిజిల్లా ధర్మారం మండలంలో 45 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఐటీఐ కళాశాల భవన నిర్మాణానికి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,తుమ్మల నాగేశ్వరరావు,పొన్నం ప్రభాకర్ లతో కలిసి సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శంకుస్థాపన చేశారు.అనంతరం లబ్దిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత ప్రజాపాలనలో భాగంగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అయన తెలిపారు గత ప్రభుత్వంలో రేషన్ కార్డుల కోసం కాగితాలను పట్టుకొని ఆఫీసుల చుట్టూ తిరిగారని గుర్తుకు చేశారు.ధర్మపురి నియోజకవర్గంలో 90 శాతం మంది ప్రజలు వ్యవసాయ రంగంపై ఆధారపడి వున్నారని గత ప్రభుత్వంలో ఇరిగేషన్ మంత్రిగా వున్న హరీష్ రావు పత్తిపాక రిజర్వాయర్ పూర్తి చేస్తామని,లక్ష్మీనరసింహ



ప్రాజెక్టు పేరు అసెంబ్లీ సాక్షిగా ప్రకటించి,ప్రజలను మోసం చేశాడని ఆయన పేర్కొన్నారు కాళేశ్వరం ప్రాజెక్టు అదనపు టీఎంసి పేరుతో పేదల భూములని లాక్కొన్నారని మండిపడ్డారు.పత్తిపాక ప్రాజెక్టు డీపీఆర్ కోసం ఒక కోటి 50 లక్షల నిధులను మంజూరు చేయడం నియోజకవర్గంలో సాగునీటి కోసం నిధులను మంజూరు చేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ మాట్లాడుతూ గోదావరిపై ఆంధ్ర ప్రభుత్వం నిర్మిస్తున్న బనకచర్ల ప్రాజెక్ట్ ను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వ్యతిరేకిస్తుందని రెండు చట్టాలకు ఆ ప్రాజెక్టు వ్యతిరేకమని మంత్రి ఉత్తమ్ కుమార్ ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై రేపు క్యాబినెట్ లో జ్యుడీషియల్ రిపోర్ట్ ను ప్రవేశపెడతామని తెలిపారు. పత్తిపాక రిజర్వాయర్ డిపిఆర్ కోసం కోటి పది లక్షల రూపాయలను మంజూరు చేస్తున్నట్లు ఈసందర్భంగా హామీ ఇచ్చారు.కాంగ్రెస్ పార్టీ లో సుదీర్ఘ కాలం గా పార్టీ జెండా మోసిన లక్ష్మణ్ కుమార్ ను అధిష్ఠానం గుర్తించిందని రాహుల్ గాంధీ చొరవతోనే లక్ష్మణ్ కుమార్ కు మంత్రి పదవి వచ్చిందని ఆయన అన్నారుధర్మపురి నియోజకవర్గం వెంట గోదావరినది ప్రవహిస్తున్న నది జలాలపై హక్కుల విషయంలో గత ప్రభుత్వంలో ధర్మపురి నియోజకవర్గప్రజలకు అన్యాయం జరిగిందని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో మంత్రులతో పాటు అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# త్వరలోనే సింగపూర్ పర్యటన ఫలితాలు

**ఆంధ్రప్రదేశ్ పై గత ఐదు సంవత్సరాలుగా ఉన్న వ్యతిరేకత తొలిగిపోయింది**

**5 సంవత్సరాల లోపల 20 లక్షల ఉద్యోగాల కల్పన**

**పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 3)**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ మరియు పరిశ్రమల శాఖ మంత్రి గా తాము జరిపిన సింగపూర్ పర్యటన సత్ఫలితాలు త్వరలోనే కనిపిస్తాయని పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్ మీడియా సమావేశంలో తెలియజేశారు.

ఆదివారం ఉదయం స్థానిక మౌర్య హోటల్ ఫంక్షన్ హాల్ లో మంత్రి టి.జి.భరత్ మీడియా సమావేశం నిర్వహించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో జరిగిన సింగపూర్ పర్యటన విశేషాలు తెలియజేస్తూ పలు విషయాలు తెలియజేశారు.

మీడియా సమావేశంలో మంత్రి టి.జి.భరత్ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో జరిగిన సింగపూర్ పర్యటన విజయవంతమైనదని తెలిపారు. సింగపూర్ పర్యటనలో ప్రస్తుత అధ్యక్షులు మరియు గత అధ్యక్షులతో పాటు అక్కడ వ్యాపారస్తులతో, బిజినెస్ మ్యాగ్నెట్లతో సమావేశాలు నిర్వహించి ఆంధ్రప్రదేశ్ కు పెట్టుబడులు తీసుకు రావడానికి ప్రయత్నం చేశామని తెలిపారు. 2019 సంవత్సరం తర్వాత ఏర్పడిన ప్రభుత్వం వలన ఆంధ్రప్రదేశ్ పై సింగపూర్ కు వ్యతిరేక భావం వచ్చినదని ..ఆ వ్యతిరేకతను పోగొట్టడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ బృందం మూడుసార్లు బిజినెస్ మాగ్నెట్లతో, పెట్టుబడిదారులతో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించామని.ఈ సమావేశాల ద్వారా ఆంధ్రప్రదేశ్ పై ఉన్న వ్యతిరేక దృష్టిని తొలగించగలిగామని తత్ఫలితంగా రానున్న రోజుల్లో ఆంధ్రప్రదేశ్ కు మంచి సత్ఫలితాలు పెట్టుబడుల రూపంలో వస్తాయని తెలియజేశారు.సింగపూర్ కు ఎన్నో ఏళ్లుగా పటిష్టమైన మంచి ప్రభుత్వం ఉన్నదని అందుకే ఆ దేశం ప్రపంచంలోనే గణనీయమైన అభివృద్ధి సాధించిందన్నారు. ఆంధ్రప్రదేశ్ లో కూడా కూటమి ప్రభుత్వం పటిష్టంగా ఉండి రెండు దశాబ్దాల పాటు కొనసాగాల్సిన అవసరం ఉందన్నారు. పెట్టుబడిదారులు ఆంధ్రప్రదేశ్ కు సింగపూర్ దేశం నుండి వస్తారని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.సింగపూర్ దేశ పర్యటనలో పలు ప్లాంట్ లు, పోర్టులు మరియు ఇతర ప్రదేశాలు సందర్శించడం జరిగిందని తెలుపుతూ అక్కడ దాదాపు అన్ని పరిశ్రమలలో షోకేస్ లో బొమ్మలు ఉన్న విధంగా ఉండటం చూసామని అవి అన్ని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా పనులు జరుగుతూ ఉంటాయని తెలిపారు. ఇక ఓర్వకల్లులో రిలయన్స్ కంపెనీ పెట్టుబడులు పెట్టుతున్నదని తెలిపారు. పైలట్ ట్రైనింగ్ కోర్సులు చేసిన వారికి మంచి జీతాలతో ఉద్యోగాలు ఉంటాయని తెలిపారు. ఇప్పటికే కోయంబత్తూర్ కంపెనీ ఓర్వకల్లుకు వచ్చిందని ఇప్పుడు బాంబే కంపెనీ కూడా వస్తున్నదని కావున పైలట్ కోర్సులు నేర్చుకోవాలని మంత్రి తెలిపారు. ముచ్చుమరి నుండి ఓర్వకల్లు హబ్ కు నీటిని తీసుకొచ్చే పనులు 90% పైగా పూర్తయ్యాయని.. పలు సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసి పారిశ్రామిక అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనుల వలన ఓర్వకల్లు లో ఉన్న ఎయిర్పోర్టు, ఇండస్ట్రియల్ కారిడార్ తో పాటు జిల్లా కూడా అభివృద్ధి చెందుతుందని తెలిపారు.

త్వరలో దేశంలోనే అత్యున్నత సౌకర్యాలు మరియు ఇన్సెంటివ్ ల ప్రకటన రాష్ట్ర ప్రభుత్వం చేయబోతున్నదని. దశాబ్దాల నుండి చర్చకు ఉన్న టమోటా ప్రాసెసింగ్ యూనిట్లు త్వరలో పూర్తి అయిపోతుందని తెలియజేశారు. జిల్లా పశ్చిమ ప్రాంతంలో ఉన్న వలసలు ఆపటానికి ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని తెలిపారు. మూతపడుతున్న చిన్న తరహా పరిశ్రమలకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించి వాటిని నిలదొక్కుకునే విధంగా చర్యలు తీసుకుంటామని తద్వారా వలసలు ఆపే ప్రయత్నం చేస్తామని తెలియజేశారు. రాష్ట్రంలోని టిడ్కో గృహాలను త్వరలో నివాసయోగ్యంగా మార్చి ప్రజలకు అందించడం జరుగుతుందని తెలిపారు. ఇక హైకోర్టు బెంచ్ కర్నూలుకు వచ్చే ప్రక్రియ వేగంగా సాగుతోందని చెప్పారు. గత ప్రభుత్వ పాలకులు లిక్కర్ స్కామ్ లో పాలుపంచుకోవడం వలన రాష్ట్రానికి తీవ్రంగా ఆర్థిక నష్టం జరిగిందని వారిపై చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా మంత్రి తెలియజేశారు. వారు ఇమెయిల్ ద్వారా సింగపూర్ ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ గురించి చెడుగా ప్రచారం చేశారని, ముఖ్యమంత్రి వయసు మీరిపోయారని మరియు మహిళా ప్రజాప్రతినిధులను నీచంగా విమర్శించే చర్యలు చేస్తున్నారని.. భవిష్యత్తులో వారికి ఇప్పుడు ఉన్న 11 స్థానాలు కూడా ఉండవని తెలియజేశారు

# లిక్కర్ కేసు ఓ కట్టుకథ..

## రూ.2000 నోట్ల వీడియోతో కుట్ర బట్టబయలు: అంబటి రాంబాబు

**ఆగస్టు 3 (రిపబ్లిక్ న్యూస్)**

లిక్కర్ కుంభకోణం కేసు పూర్తిగా కల్పితమని, కేవలం వైసీపీ ఇమేజ్ ను దెబ్బతీసి, ఆ పార్టీ నాయకులను వేధించేందుకే ఈ కేసును బనాయించారని మాజీ మంత్రి అంబటి రాంబాబు తీవ్ర ఆరోపణలు చేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అనుచరుడికి సంబంధించిందంటూ ప్రచారంలో ఉన్న వీడియో, అసలు విషయాన్ని పక్కదారి పట్టించే ప్రయత్నంలో భాగమేనని విమర్శించారు.

ఆ వీడియోలో కనిపిస్తున్న రూ.2000 నోట్ల కట్టలే ప్రభుత్వ కుట్రకు నిదర్శనమని అంబటి పేర్కొన్నారు. "ఎన్నికలు జరిగింది 2024 మే నెలలో. రూ.2000 నోట్లను రిజర్వ్ బ్యాంక్ మే 2023 నాటికే చెలామణి నుంచి ఉపసంహరించుకుంది. ఇప్పుడు బయటపెట్టిన వీడియోలో స్పష్టంగా రూ.2000 నోట్ల కట్టలు కనిపిస్తున్నాయి. దీన్నిబట్టి ఎన్నికల్లో లిక్కర్ వ్యాపారంతో వచ్చిన డబ్బును చెవిరెడ్డి పంపిణీ చేశారన్న ఆరోపణ అబద్ధమని వారే ఒప్పుకున్నట్టు కాదా?" అని అంబటి ప్రశ్నించారు. ఈ వీడియోను లిక్కర్ కేసుకు ముడిపెట్టడం ద్వారా, చంద్రబాబు



వేసిన సిట్ కుట్ర చేస్తోందని ఆయన ఆరోపించారు. ఈ కేసులో సిట్ వద్ద ఎలాంటి ఆధారాలు లేవని, అందుకే కేవలం గాలి మాటలు చెబుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. కేసులో భాగంగా సీజ్ చేసిన రూ.11 కోట్ల నగదు విషయంలో ఏసీబీ కోర్టు ఇచ్చిన ఆదేశాలతో ప్రభుత్వ కుట్ర బయటపడిందని తెలిపారు. ఆ నోట్ల సీరియల్ నంబర్లను నమోదు చేసి, ఫోటోలు తీయమని కోర్టు ఆదేశించినప్పటికీ, సిట్ అధికారులు ఆ ఆదేశాలను పక్కనపెట్టి, ఆధారాలను నాశనం చేసేందుకు ఆ నగదును హడావుడిగా బ్యాంకులో జమ చేశారని ఆరోపించారు. దీనిపై నిందితుల తరఫు న్యాయవాదులు కోర్టును ఆశ్రయించగా, స్వాధీనం చేసుకున్న నోట్లను విడిగా ఉంచాలని న్యాయస్థానం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందని గుర్తుచేశారు. కోర్టు ఆదేశాల ప్రకారం ఆ నోట్లను పరిశీలిస్తే, అవి ఎప్పుడు, ఎక్కడి నుంచి విడుదలయ్యాయో తేలిపోతుందని అంబటి వివరించారు.ఒక తప్పును కప్పిపుచ్చుకోవడానికి చంద్రబాబు ప్రభుత్వం మరొక తప్పు చేస్తోందని, అక్రమ అరెస్టులు, తప్పుడు ప్రచారాలతో రాజకీయ లబ్ధి పొందాలని చూస్తోందని దుయ్యబట్టారు. రాష్ట్ర ప్రజలు ఈ పరిణామాలన్నింటినీ నిశితంగా గమనిస్తున్నారని అన్నారు.

కాగా, 2019-24 మధ్య వైసీపీ హయాంలో లిక్కర్ కుంభకోణం జరిగిందని, సుమారు రూ.3,500 కోట్ల మేర అక్రమాలు జరిగాయని సిట్ ఆరోపిస్తోంది. దీనిపై విచారణ కొనసాగుతోంది.

# రైతులకు యూరియా కొరతను తీర్చండి

## సమావేశంలో పలు సమస్యలు అడిగిన కో అప్టేట్ మెంబర్ ఎస్.ముర్తుజాఅలి, మిగతా సభ్యులు

## పాములపాడు మండల సర్వసభ్య సమావేశంలో అనేక సమస్యలను లేవనెత్తిన సభ్యులు.

**పాములపాడు ఆగస్టు 3 రిపబ్లిక్ న్యూస్ :-** మండల కేంద్రమైన పాములపాడు లో,మూడు నెలలకు ఒకసారి జరిగే మండల సర్వ సభ్య సమావేశం శనివారం ఎంపీపీ- తోగూరు.సరోజిని వర్థినియా అధ్యక్షతన నిర్వహించడంజరిగింది. ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులు, సభ్యులు పలు సమస్యలు లేవనెత్తగా అధికారులకు ప్రశ్నలు సంధించారు. ముఖ్యంగా మండలంలో యూరియా కొరత సమృద్ధిగా దొరకకపోవడంతో, రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కో అప్టేట్ మెంబర్- సయ్యద్.ముర్తుజాఅలి అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అక్కడే ఉన్న ఏవో- మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ యూరియా కొరత ఉన్న మాట వాస్తవమేనని అయితే త్వరలోనే యూరియా కొరతను తీరుస్తామని సమాధానం ఇచ్చారు. అంతేకాకుండా డ్రైనేజీ సమస్యపై కూడా ప్రశ్నలను లేవనెత్తారు. అక్కడే ఉన్న ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సమాధానం ఇస్తూ త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామన్నారు. అదేవిధంగా మినీ గోకులం బిల్లులు త్వరగా క్లియర్ చేయాలని వెటర్నరీ డాక్టర్-భాస్కర్ ను అడగడం జరిగింది. మిట్టకందాల గ్రామంలో విష



జ్వరాలు ప్రభలుతున్నాయని సమావేశంలో తెలిపారు. వైస్ ఎంపీపీ- బండ్లమూరి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పశువులకు మందులు, ఇంజక్షన్ అందుబాటులో లేకపోవడంతో పశువులు అనారోగ్యానికి గురవుతున్నాయని సమావేశంలో తెలిపారు. అంతేకాకుండా పొగాకు రైతులకు మేలు చేయు విధంగా కొనుగోలు చేయాలని అందుకు ఏర్పాట్లు చేయాలని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. రుద్రవరం గ్రామ సర్పంచ్ వి.రామస్వామి మాట్లాడుతూ జాతీయ రహదారిపై బైపాస్ నుంచి తహసిల్దార్ కార్యాలయం వరకు రోడ్డు వెంబడి స్ట్రీట్ లైట్ వేయాలన్నారు. అంతేకాకుండా తహసిల్దార్ కార్యాలయంలో వృద్ధులు వికలాంగులు కూర్చోవడానికి టేబుల్స్, చైర్స్ లేవని వాటిని ఏర్పాటు చేయాలని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఇస్కాల గ్రామ సర్పంచ్-మౌలాలి మాట్లాడుతూ భవనాసి వాగుపై వంతెనను నిర్మించాలని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువచ్చిన ఇంతవరకు ఒక అడుగు కూడా ముందుకు పడలేదన్నారు ఈ సమావేశంలో ఎంపీడీవో- ఎన్.చంద్రశేఖర్, తహసిల్దార్- జి.సుభద్రమ్మ, ఎంఈఓ- బాలాజీ నాయక్, ఆత్మకూరు ఉద్యానవన శాఖ అధికారిణి - కే.చందన, ఎంపీడీవో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ సి.రామసుబ్బయ్య, సెరికల్చర్ అధికారి- ప్రసాద్, గ్రామ సర్పంచులు వై.మాణిక్యమ్మ, మేకల. భాగ్యమ్మ, వి. ప్రసాదరావు,ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులు కృష్ణప్రియ, పి.నాగశేషులు, సలాం, తదితరులు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

# స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ఐదున ధర్నాలు

### సిఐటియు పిలుపు - ప్రజలపై బాదుడు బహిరంగం చేయాలి




**కర్నూలు, ప్రతినిధి ఆగస్టు 3:(రిపబ్లిక్ న్యూస్)**స్మార్ట్ మీటర్ల ఏర్పాటుకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు 5న చేపట్టనున్న ధర్నాలను జయప్రదం చేయాలని సిఐటియు పిలుపునిచ్చింది. ప్రజల ఇంటింటికి స్మార్ట్ మీటర్లు బిగించి భారం మోపుతున్న కూటమి ప్రభుత్వ తీరుపై మండిపడింది.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకుడు వై. గోపాల్ మాట్లాడుతూ %-% "కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీలన్నీ మరిచి, గత ప్రభుత్వ విధానాలను కొనసాగిస్తూ ప్రజలపై ఏడాదిలోనే రూ.15,480 కోట్ల భారం మోపింది" అని ఆగ్రహం వ్యక్తం చేశారు.న్యాసిటీ నగర కార్యదర్శి మాట్లాడుతూ %-% "స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలను మభ్యపెట్టి, వారి ఖర్చును పెంచే కుట్ర జరుగుతోంది. ఓటు కోసం వాగ్దానాలు చేసిన నేతలు, ఇప్పుడు మౌనం వీరంగా మారారంటే బాధ కలుగుతోంది" అన్నారు.

# 'క్రెడాయ్' సామాజిక బాధ్యత అభినందనీయం

### నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్

### గడియారం ఆసుపత్రి నిర్వహణ క్రెడాయ్‌కి అప్పగింత

### ఎంవోయూపై కమిషనర్, క్రెడాయ్ ప్రతినిధుల సంతకాలు




**కర్నూలు ప్రతినిధి ఆగస్టు 03(రిపబ్లిక్ న్యూస్)** ప్రముఖ రియల్ ఎస్టేట్ రంగ సంస్థ కాన్ఫెడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్స్ ఆఫ్ ఇండియా (క్రెడాయ్) సామాజిక బాధ్యతగా చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయమని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ కొనియాడారు. ఆదివారం కమిషనర్ క్యాంపు కార్యాలయంలో పాతబస్తీలోని గడియారం ఆసుపత్రి నిర్వహణ బాధ్యతలను క్రెడాయ్ సంస్థకు బదలాయింపునకు సంబంధించిన ప్రక్రియ పూర్తి చేశారు. కమిషనర్, క్రెడాయ్ సంస్థ జిల్లా చైర్మన్ గోరంట్ల రమణ ఎంవోయూపై సంతకాలు చేశారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పాతబస్తీలో దశాబ్దాల చరిత్ర కలిగిన గడియారం ఆసుపత్రికి పూర్వవైభవం తీసుకొచ్చేందుకు స్వచ్ఛందంగా, సామాజిక బాధ్యతగా క్రెడాయ్ సంస్థ ముందుకొచ్చిందన్నారు. రాబోయే పదేళ్ళ పాటు నిర్వహణ బాధ్యతలను అప్పగించామని, శనివారం ఈ తీర్మానానికి పాలకవర్గం ఆమోదం తెలిపిందన్నారు. ఈ పరిణామం వల్ల గడియారం ఆసుపత్రి సమీప ప్రాంతాల ప్రజలకు ఎంతో ఉపయోగకరమని, గడియారం ఆసుపత్రి అభివృద్ధి కోసం క్రెడాయ్ సంస్థకు కార్పొరేషన్ తరపున అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు.

క్రెడాయ్ సంస్థ జిల్లా చైర్మన్ గోరంట్ల రమణ మాట్లాడుతూ.. రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ సూచనల మేరకే గడియారం ఆసుపత్రిని పదేళ్ల పాటు దత్తత తీసుకోవడం జరుగుతుందన్నారు. తొలుత రూ.20 లక్షలతో ఆధునికీకరణ పనులు చేపడతామని, మంత్రి, అధికారుల సహకారంతో ఆసుపత్రిలో వైద్య సిబ్బంది పెంపునకు కృషి చేస్తామన్నారు. ఇప్పటికే ఆసుపత్రి ఆధునికీకరణ పనులకు ప్రణాళికలు రూపొందించామని, త్వరలో పనులను ప్రారంభిస్తామన్నారు.

కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ యన్.చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, ఎంఈ మనోహర్ రెడ్డి, డిఈఈ క్రిష్ణలత, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, సూపరింటెండెంట్ మంజూర్ బాష, క్రెడాయ్ సంస్థ సభ్యులు జి.సాయిరాం రెడ్డి, సురేష్ కుమార్ రెడ్డి, గోవర్ధన్, ప్రకాష్, రంగనాథ్ రెడ్డి, డాక్టర్ గోపికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను జైలుల్లా మార్చడమే నారా లోకేష్ లక్ష్యం

### కార్పొరేట్ విద్యాసంస్థలను కాపాడేందుకే తెచ్చిన జి. ఓ ను రద్దు చేయాలి

### అఖిల భారత విద్యార్థి బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాపిరెడ్డిపల్లి పృథ్వి

**అనంతపురం ఎడ్యుకేషన్, ఆగస్టు 03 ( రిపబ్లిక్ న్యూస్ ):** ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యా మండలి ఆగస్టు 1వ తేదీన ఉత్తర్వులను జారీ చేశారు. వాటి ప్రకారం తల్లిదండ్రులు, స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు మినహాయిస్తే ఇతర వ్యక్తులు, సంస్థలు పాఠశాల ప్రాంగణంలోకి ప్రవేశించరాదు. అయితే తరగతి గదుల్లోకి వెళ్లడం, విద్యార్థులతో సంభాషించడం నిషేధించబడింది. ఈ ఉత్తర్వులు విద్యార్థులు, ఉపాధ్యాయుల స్వేచ్ఛను, ప్రజాస్వామ్య హక్కులను హరించి, పాఠశాలలను జైళ్లుగా మార్చేలా ఉన్నాయని అంతేకాక ఈ ఉత్తర్వులు విద్యార్థి సంఘాలను నియంత్రించడం, వాటి గొంతును అణచివేయడం లక్ష్యంగా పెట్టుకున్నాయని,కనుక ఈ ఉత్తర్వులను వెంటనే వెనక్కి తీసుకోవాలని అఖిల భారత విద్యార్థి బ్లాక్ జిల్లా ప్రధాన పాపిరెడ్డిపల్లి పృథ్వి డిమాండ్ చేశారు.ఆదివారం నగరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ...రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం విద్యార్థులు నిరుద్యోగుల ద్వారా అధికారంలోకి



వచ్చి, ఈరోజు కార్పొరేట్ విద్యాసంస్థలను శ్రీ చైతన్య నారాయణ భాష్యం వంటి విద్యా సంస్థలను కాపాడడం కోసం ప్రభుత్వ పాఠశాలలోకి వెళ్లడానికి లేదని చెప్పి జీవో తీసుకురావడం చాలా సిగ్గుచేటని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో విలీనం పేరుతో అనేక ప్రాథమిక పాఠశాలలను అన్యాయంగా మూసివేస్తున్నారని, చాలా ప్రభుత్వ పాఠశాలలు సరైన భవనాలు, ఆటస్థలాలు, కాంపౌండ్ గోడలు, తగిన సంఖ్యలో ఉపాధ్యాయులు, కనీస సౌకర్యాలు లేక సంక్షోభంలో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.అదే సమయంలో ప్రైవేట్ - కార్పొరేట్ పాఠశాలలు ఆటస్థలం, గాలి, వెలుతురు లేని ఇరుకైన భవనాల్లో ప్రభుత్వ అనుమతి లేకుండా లేదా అనుమతులతో నడుస్తూ యూనిఫామ్‌లు, షూలు, ఐడీ కార్డులు, పుస్తకాల పేరుతో అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని. శ్రీ చైతన్య, నారాయణ, భాష్యం వంటి ఈ పాఠశాలలు కూటమి ప్రభుత్వ నాయకుల పరోక్ష నియంత్రణలో ఉంటూ, విద్యను వ్యాపారంగా మార్చి, అధిక ధరలకు పుస్తకాలు అమ్మడం, ఫీజుల దోపిడీని కొనసాగిస్తున్నాయని. విద్యార్థి సంఘాలు ఈ అన్యాయాలను ప్రశ్నించడం, సమస్యల పరిష్కారం కోసం ఆందోళనలు చేపట్టడం ప్రభుత్వానికి సహించరానిదిగా మారిందిని వారు దుయ్యబట్టారు. ఈ ఉత్తర్వుల ద్వారా విద్యార్థి సంఘాలను అణచివేసి ప్రైవేట్ - కార్పొరేట్ యాజమాన్యాల దోపిడీకి, విద్యాధికారుల ఇష్టారాజ్యానికి అడ్డులేకుండా చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని,అలాగే ,ఇది చాలా దారుణం అని వారు వాపోయారు. నిజంగా కూటమి ప్రభుత్వానికి ప్రభుత్వ విద్యారంగాన్ని అభివృద్ధి చేయాలని ఉంటే రాష్ట్రంలో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న కార్పొరేట్ విద్యా సంస్థలను నియంత్రించాలని, కార్పొరేట్ విద్యా సంస్థల్లో (నారాయణ చైతన్య, భాష్యం )విద్యార్థులు చేసుకుంటున్నా ఆత్మహత్యలపై సమగ్రమైన విచారణ జరపాలని అటువంటి ప్రయత్నాలు చేయకుండా కేవలం విద్యార్థి సంఘాల గొంతులు నొక్కే ప్రయత్నం చేస్తే రాష్ట్రంలోని విద్యార్థి సంఘాలు ఏకమై ఐక్య ఉద్యమ కార్యచరణ తీసుకుంటాయని కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పే విధంగా విద్యార్థి ఉద్యమం ఉంటుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇంతియాజ్, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# సంజీవని హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, ఆగస్టు 3 (రిపబ్లిక్ న్యూస్)**దనందిగామ మండలం అంబారుపేట గ్రామంలో వేంచేసి యున్న శ్రీ సత్యమ్మ అమ్మవారి దేవస్థానం నందు గ్రామ పెద్దలు చుండు వాసు మంచాల మాధవరావు కంసాని మణికంఠ ఆధ్వర్యంలో నందిగామ సంజీవని హాస్పిటల్ డాక్టర్ బొగ్గవరపు దివ్యచే ఉచిత మెగా మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమాన్ని మాజీ హోంశాఖ మాత్యులు వసంత నాగేశ్వరావు వారిచే ప్రారంభించడం జరిగినది. ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు భక్తులు విరివిగా సద్వినియోగం చేసుకున్నారు.

# రౌడీ షీటర్లకి కౌన్సిలింగ్ ఇచ్చిన సీఐ మంజునాథ్ రెడ్డి, ఎస్సై రాజారెడ్డి



**అవుకు రిపబ్లిక్ న్యూస్ ఆగస్ట్ 03** అవుకు మండల పరిధిలో ఉన్న రౌడీ షీటర్లకు పోలీస్‌స్టేషన్లలో సీఐ మంజునాథ్ రెడ్డి ఎస్ఐ రాజారెడ్డి రౌడీ షీటర్లకు ఆదివారం కౌన్సెలింగ్ నిర్వహిం చారు. అసాంఘిక కార్యకలాపాలకు రౌడీషీటర్లు పాల్గొంటే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజాశాంతికి విఘాతం కలిగించే వారిపై పీడీ యాక్టు నమోదు చేస్తామని హెచ్చరించారు. రౌడీ షీటర్లు నేరాలకు పాల్పడినా, ప్రోత్సహించినా వారిపై కఠిన చర్యలు ఉంటాయని కౌన్సె లింగ్ చేశారు.

# మైలవరం ఏఎంసి చైర్మన్ పోనకళ్ళ నవ్యశ్రీ కు శుభాకాంక్షలు తెలిపిన సామినేని ఉదయభాను.

**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, ఆగస్టు 3 (రిపబ్లిక్ న్యూస్)** ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వంలో భాగంగా జనసేన పార్టీకు కేటాయించిన మైలవరం వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ పోనకళ్ళ నవ్యశ్రీ పాలకవర్గం సభ్యుల ప్రమాణ స్వీకారం కార్యక్రమం సందర్భం గా ఏర్పాటు చేసిన ర్యాలీ లో మైలవరం శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ తో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను. ఈ కార్యక్రమం లో మైలవరం నియోజకవర్గం ఇంచార్జి రాష్ట్ర అధికార ప్రతినిధి అక్కల రామ్మోహన్ జనసేన నాయకులు పాల్గొన్నారు.



# నంద్యాల ట్రాఫిక్ పోలీస్ వారి ఆధ్వర్యంలో మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్

### 47 మందికి కౌన్సిలింగ్ ఒక్కొక్కరికి 5035/- చొప్పున 2,36,645/- జరిమాన

### మైనర్లకు వాహనాలు ఇచ్చినా, మైనర్లు వాహనాలు నడిపినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం

### ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా

**నంద్యాల క్రైమ్, ఆగస్టు 3, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా %×%ఆదేశాలమేరకు నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ మంద జావళి ఆల్ఫోన్స్ సూచనలతో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా ఆధ్వర్యంలో నంద్యాల పట్టణ కేంద్రంలో మైనర్ డ్రైవింగ్ నియంత్రణ చేయాలనే సదుద్దేశంతో ఆదివారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ఈ స్పెషల్ డ్రైవ్ నందు 47 మంది మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడడం జరిగింది. వారిని నంద్యాల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో



సమావేశపరిచి వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించడంతోపాటు ఒక్కొక్కరికి 5035/- రూపాయల చొప్పున 2,36,645/- జరిమాన విధించడం జరిగింది. మరల ఇదే విధంగా మైనర్ డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే తల్లిదండ్రులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించడం జరిగింది. 18 సంవత్సరాల కంటే తక్కువ వయసు కలిగిన మైనర్లు ద్విచక్ర వాహనాలు, ఇతర రకాల వాహనాలు నడిపినట్లు గుర్తిస్తే వారిపై మరియు వాహన యజమానులు, వారి తల్లిదండ్రులపై కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రణాళికలు రూపొందించామన్నారు. వాహనాలు నడుపుతూ ప్రమాదాలకి కారణమైతే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. యువత మితిమీరిన వేగంతో, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేసినా, సైలెన్సర్లు తీసి ద్విచక్ర వాహనాలతో విన్యాసాలు చేసి ప్రజల రాకపోకలకు అంతరాయం కలిగించినా చట్టప్రకారం వారి పై కఠిన చర్యలు తప్పవన్నారు. ప్రతి తల్లిదండ్రులు తమ యొక్క పిల్లలకు వాహనాలు ఇచ్చే సమయంలో వారి వయసుకు తగ్గట్లుగా వారితో మెలగడం మంచిదని, మైనర్లకు వాహనాలు ఇచ్చి ప్రమాదాలు జరిగితే ఆ ప్రమాదాలకు కారణమైన మైనర్ల తల్లిదండ్రులు, వాహన యజమానులపై పూర్తి చర్యలు తీసుకోబడతాయన్నారు. రహదారి ప్రమాదాలను అరికట్టేందుకు పోలీసులు కృషి చేస్తున్నారు కావున ప్రజలు కూడా రోడ్డు భద్రత ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీసు వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# జిల్లా వ్యాప్తంగా 08 పోలీస్ స్టేషన్ ల పరిధిలలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్స్

### 80 మోటార్ సైకిళ్లు,05 ఆటోలు 60 క్వార్టర్ బాటిళ్లు,05 బీరు బాటిళ్లు,10 లీటర్ల నాటు సారాయి స్వాధీనం

### ఈనేర నియంత్రణ శాంతి భద్రతల పరిరక్షణ కొరకే కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు

**నంద్యాల క్రైం, ఆగస్టు3,(రిపబ్లిక్ న్యూస్ ):**శాంతిభద్రతల పరిరక్షణ నేర నియంత్రణల కొరకు జిల్లాలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించాలన్న నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు నేటి తెల్లవారుజామున జిల్లా వ్యాప్తంగా 08 పోలీస్ స్టేషన్ల పరిధిలో అనగా గడివేముల, ప్యాపిలి, ఎన్.రాచర్ల డోన్ రూరల్ ,ఆత్మకూరు టౌన్,నందికొట్కూరు టౌన్,ఆత్మకూరు రూరల్ ,నందికొట్కూరు రూరల్ మొదలగు పోలీస్ స్టేషన్లలో ఆయా ఇన్స్పెక్టర్లు, సిబ్బంది సహాయంతో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్స్ నిర్వహించడం జరిగింది

**కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ వివరాలు**

1ఆత్మకూరు టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వెంగల్ రెడ్డి నగర్ నందు ఇన్స్పెక్టర్ రాము ఆధ్వర్యంలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించగా సరైన ధ్రువపత్రాలు లేని 26 మోటార్ సైకిల్లు 12 క్వాటర్ బాటిల్లు స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఆత్మకూరు రూరల్ సర్కిల్ పాములపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని లింగాల గ్రామం నందు ఇన్స్పెక్టర్ సురేష్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో, పాములపాడు ఎస్ఐ సురేష్ సహకారంతో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించగా సరైన ధ్రువపత్రాలు లేని 09 మోటార్ సైకిల్లు,12 క్వాటర్ బాటిళ్లు స్వాధీనం చేసుకోవడం జరిగింది. నందికొట్కూరు రూరల్ ఇన్స్పెక్టర్ సుబ్రహ్మణ్యం బ్రాహ్మణకొట్కూరు సబ్ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో బొల్లవరం గ్రామం నందు కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు రికార్డులు లేని 12 బైక్‌లు,30 క్వార్టర్ బాటిళ్లు, 05 బీర్లు స్వాధీనం చేసుకున్నారు. నందికొట్కూరు టౌన్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో



షికారిపేట నందు కాటన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించగా సరైన ధ్రువపత్రాలు లేని 05 ఆటోలు,05 బైకులు 10 లీటర్ల నాటు సారాయి స్వాధీనం చేసుకోవడం జరిగింది. నంద్యాల సబ్ డివిజన్ లోని గడివేముల పోలీసు స్టేషన్ పరిదిలోని కొరటమద్ది గ్రామంలో సబ్ ఇన్స్పెక్టర్ నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో నేడు కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించగా సరైన ధ్రువపత్రాలు లేని 06 మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకోవడం జరిగింది. డోన్ సబ్ డివిజన్ నందు 03 పోలీసు స్టేషన్ ల పరీదులలో అనగా ప్యాపిలి పోలీస్ స్టేషన్ పరిధిలోని వెంగళంపల్లి గ్రామం నందు, ఎన్.రాచర్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని అలేబాతండా గ్రామం నందు డోన్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్తబురుజు గ్రామం నందు వారి వారి ఇన్స్పెక్టర్లు సబ్ ఇన్స్పెక్టర్ల ఆధ్వర్యంలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించగా సరైన ధ్రువపత్రాలు లేని 20 మోటార్ సైకిల్ లను స్వాధీనం చేసుకోవడం జరిగింది. పై 08 ప్రదేశాలలో సరైన డాక్యుమెంటేషన్ లేని 80 మోటార్ సైకిళ్లు,05 ఆటోలు 60 క్వార్టర్ బాటిళ్లు,05 బీరు



బాటిళ్లు,10 లీటర్ల నాటు సారాయి స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా రౌడీ షీటర్లు, అనుమానితులు, నేర చరిత్ర గల వారి ఇల్లులను క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరిగింది. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించడం జరిగింది. సైబర్ నేరాలు, పోక్సో చట్టం, చైల్డ్ మ్యారేజెస్, మాదకద్రవ్యాలు వాటి వల్ల కలిగే నష్టాలు, రోడ్డు భద్రత, సీసీటీవీ కెమెరాల ఏర్పాటు, శక్తి యాప్ వల్ల ప్రయోజనాలు టోల్ ఫ్రీ నంబర్ లపై ప్రజలకు అవగాహన కల్పించారు. అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించి, అనుమానితుల గురించి, ప్రజలు డయల్ 112 ద్వారా పోలీస్ శాఖకు సమాచారం అందించాలని సూచించారు."నేర నియంత్రణ కోసం కార్డెన్ సెర్చ్ ఆపరేషన్స్ నిరంతరం జరుగుతాయి. ప్రజలు పోలీసులకు సహకరించాలి. చట్టాన్ని ఉల్లంఘించేవారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అదికారులు తెలిపారు.

# కృషి, పట్టుదల, ఉంటే ఏదైనా సాధించవచ్చు

**ఉద్యోగం సాధించిన వారికి అభినందనలు తెలిపిన మంత్రి సవితమ్మ**









**శ్రీ సత్య సాయి పెనుకొండ, ఆగస్టు 03 (రిపబ్లిక్ న్యూస్):** కృషి, పట్టుదల, మరియు ఆత్మవిశ్వాసం ద్వారా ఏ విజయాన్ని అయ్యిన సాధించవచ్చని మంత్రి సవితమ్మ అన్నారు .ఇటీవల విడుదలైన కానిస్టేబుల్ ఫలితాల్లో పెనుకొండ నియోజకవర్గ వ్యాప్తంగా దాదాపు 25 మందికి పైగా సివిల్, ఏపీఎస్పీ కానిస్టేబుల్ ఉద్యోగాలు పొందారు. వారిని పెనుకొండ లోని క్యాంపు కార్యాలయంలో సవితమ్మ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... లక్ష్యాన్ని నిర్దేశించుకొని, నిరంతరంగా శ్రమించి విజయాన్ని సాధించడం గొప్ప అభినందనీయమని మీ తల్లిదండ్రులకు కలలు నెరవేర్చడం చాలా సంతోషంగా ఉందన్నారు. అదేవిధంగా భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు ఉద్యోగాలు పొందిన కానిస్టేబుల్ తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కూటమి పాలనలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం

**మేయర్ మహమ్మద్ వసీంవిమర్శ**





**అనంతపురం అర్బన్, ఆగస్టు 03 (రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్రంలో కూటమి పాలనలో అభిరుద్ది జరగకపోగా అన్ని వ్యవస్థలు నిర్వీర్యం చేశారని నగర మేయర్ మహమ్మద్ వసీం విమర్శించారు.నగర పరిధిలోని 50వ డివిజన్ లో మేయర్ మహమ్మద్ వసీం స్థానిక కార్పొరేటర్ శేఖర్ బాబుతో కలసి హెచ్ఎల్సి కాలనీలో బాబు షూరీటి మోసం గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటా పర్యటించి క్యూ ఆర్ కోడ్ ను స్కాన్ చేయించి చంద్రబాబు చేసిన మోసాలను ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా మేయర్ మహమ్మద్ వసీం మాట్లాడుతూ ... అధికారంలోకి వచ్చేందుకు చంద్రబాబు నాయుడు అనేక హామీలు ఇచ్చి తీరా అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. వైసీపీ పాలనలో సంక్షేమ పథకాలు క్రమం తప్పకుండ అందించి ఇచ్చిన మాట ప్రకారం అమలు చేసారని, కరోనా లాంటి క్లిష్ట పరిస్థితిలో కూడా ప్రజలకు ఏ లోటు రానీకుండా సంక్షేమ పథకాలను ఆపకుండా అమలు పేద ప్రజలను కాపాడిన గొప్ప దార్శినికుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి అని కొనియాడారు.గతంలో ఎన్నడూ లేని రీతిలో 50వ డివిజన్ పరిధిలో వైసీపీ హయాంలో రూ.3.75 కోట్ల వ్యయంతో మౌలిక సదుపాయాల కల్పన కోసం ఖర్చు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.కార్యక్రమంలో వైసీపీ నేతలు నరేంద్ర, అనిల్, గోవింద రెడ్డి, రఘునాథ్ గౌడ్, మహబూబ్ బాషా, శివమ్మ,రవి తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ విజయవాడ సాధించుకుందాం.

పర్యావరణ పరిరక్షణపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలి.

ప్లాస్టిక్ ఉత్పత్తుల వినియోగాన్ని పూర్తిగా నిర్మూలించుకుందాం.

భావితరాలకు ఆరోగ్యకరమైన భవిష్యత్తును అందిద్దాం.

ఔత్సాహిక కళాకారులతో సాంప్రదాయ నృత్య ప్రదర్శన పోటీలు






**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, ఆగస్టు 3 (రిపబ్లిక్ న్యూస్)** పర్యావరణ పరిరక్షణకై జిల్లా యంత్రాంగం, నగరపాలక సంస్థ వివిధ రూపాల్లో ప్రజలను చైతన్యవంతం చేసేందుకు కార్యక్రమాలు నిరంతరాయంగా నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ అన్నారు. స్వచ్ఛ విజయవాడ సాధనలో భాగంగా జిల్లా యంత్రాంగం, నగరపాలక సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో హరిత బెరం పార్కులో సంప్రదాయ నృత్య పోటీలను జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్ఎం ధ్యానచంద్ర ఆదివారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నగరంలోని ఔత్సాహిక నృత్య కళాకారులు తమ తమ ప్రతిభా పాటవాలను ప్రదర్శించేందుకు ఇటువంటి వేదికలు దోహదపడతాయన్నారు. విజయవాడ నగరం ప్రతిభావంతులైన కళాకారులకు కేంద్రంగా ఉందన్నారు. సాంస్కృతిక, సాహిత్య, సామాజిక సేవ. ఏ రంగాన్ని తీసుకున్నా ప్రపంచ స్థాయిలో ఎంతోమంది నగరం నుంచి వారి ప్రస్థానం ప్రారంభించారని గుర్తు చేశారు. పర్యావరణ పరిరక్షణపై తరచుగా ఇటువంటి కార్యక్రమా లు నిర్వహించడం వల్ల ప్రజలలో అవగాహన పెరుగుతుందన్నారు. ఇప్పటికే నగరంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం కొనసాగుతోందన్నారు. ప్లాస్టిక్ కవర్ల వినియోగం వల్ల పర్యావరణానికి హాని జరగడమే కాకుండా నగర ప్రజలు ఆరోగ్య సమస్యలు కూడా ఎదుర్కొంటా రన్నారు. బాలబాలికల్లో పర్యావరణం పై అవగాహన పెంపొందించేందుకు మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్ఎం ధ్యానచంద్ర మాట్లాడుతూ ప్లాస్టిక్ ఉత్పత్తుల నిరోధంపై ప్రజలలో చైతన్యం పెంచేందుకు వివిధ కళారూపాలతో ప్రచార కార్యక్రమాలు నిర్వహించడంలో భాగంగా వరుసగా ఐదు ఆదివారాలు ఈ నృత్య పోటీలు జరుగుతాయన్నారు. ఈ పోటీలలో వయస్సుల వారీగా కళాకారులు తమ ప్రదర్శనలు ఇస్తున్నారన్నారు. ఇటువంటి కార్యక్రమాల ప్రధాన ఉద్దేశం స్వచ్ఛ విజయవాడ సాధన కోసమేనన్నారు. ఐదవ ఆదివారం విజేతలకు బహుమతి ప్రదానం ఉంటుందన్నారు. జాయింట్ కలెక్టర్ యస్. ఇలక్కియ, మేరీటైం బోర్డు సీఈవో ప్రవీణ్ ఆదిత్య తదితరులు పాల్గొన్నారు. డిఐపిఆర్ఓ, ఎన్టీఆర్ జిల్లా వారిచే జారీ చేయడమైనది. భావితరాలకు ఆరోగ్యకరమైన భవిష్యత్తును అందిద్దాం. ఔత్సాహిక కళాకారు లతో సాంప్రదాయ నృత్య ప్రదర్శన పోటీలు విజయవాడ :పర్యావరణ పరిరక్షణకై జిల్లా యంత్రాంగం, నగరపాలక సంస్థ వివిధ రూపాల్లో ప్రజలను చైతన్యవంతం చేసేందుకు కార్యక్రమాలు నిరంతరాయంగా నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. స్వచ్ఛ విజయవాడ సాధనలో భాగంగా జిల్లా యంత్రాంగం, నగరపాలక సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో హరిత బెరం పార్కులో సంప్రదాయ నృత్య పోటీలను జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్ఎం ధ్యాన చంద్ర ఆదివారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నగరంలో ని ఔత్సాహిక నృత్య కళాకారు లు తమ తమ ప్రతిభా పాటవా లను ప్రదర్శించేందుకు ఇటు వంటి వేదికలు దోహదపడతా యన్నారు. విజయవాడ నగరం ప్రతిభావంతులైన కళాకారులకు కేంద్రంగా ఉందన్నారు. సాంస్కృతిక, సాహిత్య, సామాజిక సేవ. ఏ రంగాన్ని తీసుకున్నా ప్రపంచ స్థాయిలో ఎంతోమంది నగరం నుంచి వారి ప్రస్థానం ప్రారంభించారని గుర్తు చేశారు. పర్యావరణ పరిరక్షణపై తరచుగా ఇటువంటి కార్యక్రమా లు నిర్వహించడం వల్ల ప్రజలలో అవగాహన పెరుగుతుందన్నా రు. ఇప్పటికే నగరంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం కొనసాగు తోందన్నారు. ప్లాస్టిక్ కవర్ల వినియోగం వల్ల పర్యావరణా నికి హాని జరగడమే కాకుండా నగర ప్రజలు ఆరోగ్య సమస్య లు కూడా ఎదుర్కొంటారన్నారు. బాలబాలికల్లో పర్యావరణం పై అవగాహన పెంపొందించేందుకు మరిన్ని కార్యక్రమాలు నిర్వహి స్తామని కలెక్టర్ పేర్కొన్నారు. నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్ఎం ధ్యానచంద్ర మాట్లాడు తూ ప్లాస్టిక్ ఉత్పత్తుల నిరోధంపై ప్రజలలో చైతన్యం పెంచేందుకు వివిధ కళారూపాలతో ప్రచార కార్యక్రమాలు నిర్వహించడంలో భాగంగా వరుసగా ఐదు ఆదివారాలు ఈ నృత్య పోటీలు జరుగుతాయన్నారు. ఈ పోటీలలో వయస్సుల వారీగా కళాకారులు తమ ప్రదర్శనలు ఇస్తున్నారన్నారు. ఇటువంటి కార్యక్రమాల ప్రధాన ఉద్దేశం స్వచ్ఛ విజయవాడ సాధన కోసమేనన్నారు. ఐదవ ఆదివారం విజేతలకు బహుమతి ప్రదానం ఉంటుంద న్నారు. జాయింట్ కలెక్టర్ యస్. ఇలక్కియ, మేరీటైం బోర్డు సీఈవో ప్రవీణ్ ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

# కల్లూరి ఆనందరావు "ఆలోకనమ్" సాహిత్యానికి సుసంపన్నం








**అనంతపురం సాంస్కృతికం, ఆగస్టు 03 (రిపబ్లిక్ న్యూస్):** విమలా శాంతి సాహిత్య సాంస్కృతిక సేవా సమితి మరియు కళా జోత్స్న సంస్థలు సంయుక్తంగా నిర్వహించిన డాక్టర్ కల్లూరి ఆనంద్ రావు రచించిన "ఆలోకనమ్" పుస్తకావిష్కరణ కార్యక్రమం స్థానిక ఎన్జీవో హోంలో డాక్టర్ శాంతి నారాయణ అధ్యక్షతన ఆదివారం ఉదయం 11 గంటలకు ఘనంగా జరిగింది.కల్లూరి ఆనందరావు సాహిత్యంలో జాతి పట్ల, సమాజం పట్ల, ఆయన దృక్పథం ఏమిటో కనిపిస్తుంది.

సామాజిక పరిణామాల నేపథ్యంలో గొప్ప విమర్శకుడిగా ఆనందరావు తనదైన ముద్ర సాహితీ లోకంలో ఏర్పరచుకున్నారు అని వక్తలు కొనియాడారు. పుస్తకావిష్కరణ కర్త, ముఖ్యఅతిథిగా పాల్గొన్న కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత, ప్రముఖ విమర్శకుడు,ఆచార్య రాచపాళెం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ... విమర్శకు రాయలసీమ ప్రధాన భూమిక పోషించిందని, సమాజం సాహిత్యం సాహిత్య విమర్శ ఇవి విమర్శకు త్రయాలు అని అన్నారు. డాక్టర్ కల్లూరి ఆనందరావు ఆలోకనమ్ విమర్శ గ్రంథంలో దళిత బహుజన సాహిత్య విమర్శ చాలా లోతుగా కనిపిస్తుందని కొనియాడారు. సిపి బ్రౌన్ వేమన సాహిత్యాన్ని వెలుగులోకి తీసుకురావడమే కాకుండా తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేశారని కొనియాడారు. విమర్శకుడు అహంకారిగా ఉండకూడదు అంటూ వర్ధమాన విమర్శకులకు సూచన చేశారు. నాగరికత కలిగిన వ్యక్తి డాక్టర్ కల్లూరి ఆనందరావు అని కొనియాడారు.

పుస్తకావిష్కరణ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రముఖ కథా నవలా రచయిత డాక్టర్ శాంతి నారాయణ ప్రసంగిస్తూ, విమర్శలో తనదైన దృక్పథంతో ప్రయాణిస్తున్న గొప్ప విమర్శకుడు కల్లూరి ఆనందరావు. దళిత జీవితం ప్రధానంగా ఆలోకనమ్ విమర్శ గ్రంథంలో కనిపిస్తుందన్నారు.ఆలోకనమ్ పుస్తకాన్ని సమీక్ష చేసిన ప్రముఖ కవి, విమర్శకులు తూముచర్ల రాజారామ్ ప్రసంగిస్తూ, ఆలోకనమ్ సాహిత్య విమర్శ గ్రంథంలో నిబద్ధత అనిబద్ధత విమర్శ రెండూ కనిపిస్తాయని, 24 వ్యాసాలలో కూడా సుకుమారత కనిపిస్తుందని విప్పారిన పుష్పాలుగా వ్యాసాలు మనల్ని ఆకట్టుకుంటాయన్నారు. పొడిబారిన వాక్యాల్లో తడి ఉండాలి అని కోరుకునే గొప్ప విమర్శకుడు డాక్టర్ కల్లూరి ఆనంద్ రావు అని కొనియాడారు. పుస్తక రచయిత ,విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ కల్లూరి ఆనందరావు ప్రసంగిస్తూ... మహాకవి గుర్రం జాషువా, బోయి భీమన్న, ఆచార్య కొలకలూరి ఇనాక్ నాకు సాహిత్య గురువులని వారి రచనలు ఎంతో ప్రేరణనిచ్చాయని ప్రసంగించారు. రోటరీ క్లబ్ డిస్ట్రిక్ గవర్నర్ 3160 రొటేరియన్ పి కేశవరెడ్డి, అనంతపురం సెంట్రల్ రోటరీ క్లబ్ అధ్యక్షుడు గల్లా హర్ష, డాక్టర్ పామిరెడ్డి దామోదర్ రెడ్డి డాక్టర్ నందిరాజు కళ్యాణి, డాక్టర్ జింక లక్ష్మీనారాయణ, కల్లూరి మరియ కుమార్ తదితరులు ప్రసంగించారు. అనంతరం అతిధులకు డాక్టర్ కల్లూరి ఆనంద్ రావు, డాక్టర్ నందిరాజు కళ్యాణి దంపతులు దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ కథా రచయిత ఉప్పరపాటి వెంకటేశులు,జి రంగనాయకులు, శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అకడమిక్ కన్సల్టెంట్ డాక్టర్ నానీల నాగేంద్ర, డాక్టర్ కల్లూరి యశస్వి, డాక్టర్ అంకె శ్రీనివాసులు డాక్టర్ యోగేశ్వర నాయుడు, డాక్టర్ జూటూరి షరీఫ్, టీవీ రెడ్డి, చెట్ల ఈరన్న, టీవీ రెడ్డి, ప్రకాష్ బాబు, కల్లూరి ఆనందరావు కుటుంబ సభ్యులు డాక్టర్ నందిరాజు కళ్యాణి, డాక్టర్ కల్లూరి యశస్వి, వివిధ సాహిత్య సంస్థల ప్రతినిధులు, కల్లూరి ఆనందరావు బంధుమిత్రులు ,స్నేహితులు ,అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేశారు.

# విద్యార్థులను అణగదొక్కేందుకేనా జీవో జారీ

**పాఠశాలల్లో విద్యార్థి సంఘాల ప్రవేశం నిషేధం -ప్రభుత్వ ఉత్తర్వులను అంబేద్కర్ విగ్రహం వద్ద దగ్ధం**

**ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని హెచ్చరిక -ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయిస్వామి**






**అనంతపురం ఎడ్యుకేషన్, ఆగస్టు 03 (రిపబ్లిక్ న్యూస్):** విద్యార్థుల హక్కులను హరించేలా పాఠశాలల్లో విద్యార్థి సంఘాలు, ఇతర రాజకీయ పార్టీలు ప్రవేశించకుండా నిషేధిస్తూ ప్రభుత్వం శుక్రవారం విడుదల చేసిన ఉత్తర్వులను అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి హనుమంతురాయుడు కుల్లాయిస్వామి తీవ్రంగా ఖండించారు. నగరంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట ఉత్తర్వులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా హనుమంతరాయుడు కుల్లాయిస్వామి మాట్లాడుతూ... విద్యార్థి సంఘాలు రాజకీయం కోసం కాదని, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి హక్కుల కోసం విద్యారంగంలో ఉన్న అన్యాయాలపై పోరాటాలు నిర్వహిస్తాయని పేర్కొన్నారు.ఈ పద్ధతిలో విద్యార్థి సంఘాలపై నిషేధం విధించడం ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అణగదొక్కే చర్య అని ఆరోపించారు. ప్రభుత్వ విద్యాసంస్థలలో విద్యార్థుల సమస్యలు బయటకు రానీయకుండా అనగదొక్కేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ జీవో తీసుకువచ్చిందని మండిపడ్డారు. ప్రభుత్వం పాఠశాలలో విద్యార్థులకు పెడుతున్న ఆహారం నాణ్యంగా ఉందా ప్రతి సబ్జెక్టులకు టీచర్లు ఉన్నారా వాష్రూమ్స్ టాయిలెట్స్ సరిగా ఉన్నాయా టీచర్స్ విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్నారా, కేజీబీవీ గురుకుల మోడల్ స్కూల్ లో విద్యార్థులకు న్యాయమైన ఆహారం దొరుకుతా ఉందా.. ఇలాంటి అంశాల పైన విద్యార్థి సంఘాల నాయకులు సమస్యలు పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహిస్తారు. ఆ సమస్యలు తెలుసుకోకుండా ఉండడానికి ఈ జీవో తీసుకువచ్చి అవినీతి అక్రమాలను పెంచి పోషిస్తుందని రాష్ట్ర ప్రభుత్వం పైన మండిపడ్డారు. విద్యార్థి సంఘాల నాయకుల పోరాట ఫలితంగా రాష్ట్రంలో నేడు చాలా ప్రభుత్వ విద్యాసంస్థలు ప్రభుత్వ హాస్టల్లో ప్రభుత్వ గురుకుల కేజీబీవీ మోడల్ స్కూల్లో ఏర్పాటు చేశారంటే విద్యార్థి సంఘాల నాయకులు చేసిన పోరాటమే అని పేర్కొన్నారు. నేడు ప్రత్యక్ష రాజకీయాల్లో ఉన్న చాలామంది ప్రజాప్రతినిధులు గతంలో తమ బాల్యంలో విద్యార్థి నాయకులుగా పనిచేసే విద్యార్థుల సమస్యల కోసం పోరాటం చేసిన విషయాన్ని మీరు మర్చిపోయారా అని ప్రశ్నించారు.విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు, ప్రజా జీవితంపై అవగాహన, హక్కులు, బాధ్యతలను విద్యార్థి సంఘాలు తెలియచేస్తాయని పేర్కొన్నారు.ఈ ఉత్తర్వులు విద్యార్థి హక్కులపై దాడిగా భావిస్తూ తక్షణమే వెనక్కి తీసుకోవాలని లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా తీవ్రమైన విద్యార్థి ఉద్యమాలు చెప్పడతామని హెచ్చరించారు.ఈ నిర్ణయం ప్రభుత్వ నియంతృత్వ ధోరణిని ప్రతిబింబిస్తోందని, ఇది విద్యార్థుల అభివృద్ధికి పూర్తిగా విరుద్ధమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ జీవో ఎవరికోసం ఎవరి బాగు కోసం తీసుకువచ్చారో తెలపాలని డిమాండ్ చేశారు.. తక్షణమే రాష్ట్రప్రభుత్వం పునరాలోచించుకొని ఈ జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఈ జీవో రద్దు చేసే వరకు పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్షులు మంజునాథ్ నగర కోశాధికారి నాని సహాయ కార్యదర్శి సమీర్ నాయకులు తరుణ్ కార్తీక్ యశ్వంత్ అక్బర్ సురేష్ యశ్వంత్ ఉమేష్ భీమేష్ తదితరులు పాల్గొన్నారు

# ఆంధ్రప్రదేశ్ లో బిజెపి పాలన నడుస్తోంది

**అందుకే బుద్ధుడి విగ్రహం ధ్వంసం చేసినా ముఖ్యమంత్రి మాట్లాడలేకపోతున్నారు...**

**వీసీకే చీఫ్ డాక్టర్ తిరుమావళవన్ (ఎంపీ, చిదంబరం)**

**మదనపల్లి లో బుద్ధుని కొండ జరిగిన పరిణామం మరియు అక్కడ పోలీసుల వ్యవహరిస్తున్న తీరుపై ఈనెల 23వ తేదీన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వీసీకే పార్టీ ఆధ్వర్యంలో విజయవాడలో నిరసన**

**ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొంటున్న వీసీకే పార్టీ జాతీయ అధ్యక్షులు సీనియర్ పార్లమెంట్ సభ్యులు తోల్ తిరుమావలవన్**

**రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 3**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మదనపల్లెలో మా పార్టీ ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శి పి.టి.ఎం. శివప్రసాద్ గత 20 సంవత్సరాలుగా ఒక కొండపై బుద్ధ విగ్రహాన్ని ప్రతిష్టించి దక్షిణాది రాష్ట్రాల్లోని బుద్ధిస్టులు మరియు అంబేద్కర్ వాదులతో బౌద్ధ జయంతి ఉత్సవాలను 10 సంవత్సరం ఘనంగా నిర్వహించేవారు. ఆ ప్రదేశానికి చాలామంది బౌద్ధులు మరియు విధి రాజకీయ పార్టీలు నాయకులు సందర్శించేవారు. ఈ మధ్యకాలంలో బుద్ధుని కొండలో బుద్ధుని తల ధ్వంసం చేయడంతో చేయడంతో ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ దమ్మ నిరాహార దీక్ష చేపట్టిన వీసీకే పార్టీ ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శి, భారతీయ అంబేద్కర్ సేన వ్యవస్థాపకులు పీటీఎం శివప్రసాద్ పై అక్కడి పోలీసులు అక్రమ కేసులు బనాయించి తీవ్రమైన వేధింపులకు గురి చేయడాన్ని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను. చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని తెలుగుదేశం పార్టీ అక్కడ అధికారంలో ఉంది అని చెప్పే దానికన్నా బిజెపి అక్కడ పాలిస్తుంది అక్కడ పోలీసులు మరియు రెవెన్యూ అధికారులు ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు లాగా పనిచేస్తున్నారని వీసీకే పార్టీ దీనిని తీవ్రంగా ఖండిస్తోంది. ఆంధ్రప్రదేశ్ నెమ్మదిగా సంఘ్ పరివార్ శక్తిగా మారుతుందనడానికి ఇది నిదర్శనమని కావున పిటిఎం శివప్రసాద్ పై దాఖలైన అక్రమ కేసులను ఎత్తివేయాలని అదేవిధంగా మదనపల్లి బుద్ధుని కొండలో ధ్వంసమైన బుద్ధుని విగ్రహాన్ని రాష్ట్ర ప్రభుత్వం పునః ప్రతిష్టించాలని ,పిటిఎం శివప్రసాద్ సంరక్షణలో ఉన్న బుద్ధ విహార్ ప్రాంతాన్ని ఇప్పుడు నిషేధిత ప్రాంతంగా మార్చారని అక్కడ కొంతమంది ప్రభుత్వ అధికారులు దానిని మూసివేసి ప్రజలు ఆ ప్రదేశాన్ని సందర్శించకూడదని ఆంక్షలు పెట్టడాన్ని నిరసిస్తూ వీసీకే పార్టీ ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల తరపున విజయవాడలో ఈనెల 23వ తేదీన వీసీకే పార్టీ తరపున ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో వీసీకే పార్టీ జాతీయ అధ్యక్షులు, సీనియర్ పార్లమెంట్ సభ్యులు తోల్ తిరుమావలవన్ అను నేను పాల్గొనబోతున్నానని తెలిపారు. అదేవిధంగా భారతదేశంలోని పలు రాష్ట్రాలలో దళితులు మరియు గిరిజనులపై హింస రోజురోజుకు పెరుగుతుందని మరియు మైనార్టీ సమాజంపై ద్వేషపూరిత రాజకీయాలు తీవ్రమవుతున్నాయని బిజెపి అధికారంలోకి వచ్చినప్పుడు నుంచి ఒక క్రమ పద్ధతిలో మైనార్టీ ప్రజలపై జరుగుతున్నాయని వీరు తెలిపారు.

# నందిగామలో ప్రభుత్వా నికి కృతజ్ఞతలు తెలియజేస్తూ

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల చిత్రపటాలకు ధాన్యాభిషేకం

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, ఆగస్టు 3 (రిపబ్లిక్ న్యూస్)** నందిగామ కాకాని నగర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం ప్రవేశ పెట్టిన ప్రతిష్ఠాత్మక పథకం 'అన్నదాత సుఖీభవ' ద్వారా రాష్ట్రవ్యాప్తంగా రైతుల బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నందిగామ పట్టణంలోని కాకాని నగర్ ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కార్యాలయంలో రైతు సంఘ నాయకులు, మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, తెలుగుదేశం పార్టీ తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి అమ్మినేని జాల ప్రసాద్ కూటమి నేతలతో కలిసి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కృతజ్ఞతా సభను నిర్వహించా రు. ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు ధాన్యాభిషేకం చేస్తూ, రైతుల సంక్షేమం కోసం చేపట్టిన ఈ చరిత్రాత్మక కార్యక్రమానికి కృతజ్ఞతలు తెలిపారు. 'అన్నదాత సుఖీభవ' పథకం ద్వారా రాష్ట్రంలోని 46,85,838 మంది రైతులకు ఏటా రూ.20,000 ఆర్థిక సహాయం అందించేందుకు ప్రభుత్వం



కట్టుబడి ఉంది. కేంద్ర ప్రభుత్వం అందించే పీఎం కిసాన్ పథకం కింద రూ. 6,000కు అదనంగా, రాష్ట్ర ప్రభుత్వం రూ. 14,000ను మూడు విడతల్లో రైతుల ఖాతాల్లో జమ చేస్తుంది. ఈ పథకం కింద సొంత భూమి కలిగిన రైతులతో పాటు, కౌలు రైతులు కూడా లబ్ధి పొందేలా మార్గదర్శకాలు రూపొందించ బడ్డాయి. మొదటి విడతగా రూ. 7,000 రైతుల ఖాతాల్లో జమ చేయబడినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, "రైతన్నలు దేశానికి వెన్నెముక. వారి కష్టానికి తోడ్పాటుగా, ఆర్థిక భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం 'అన్నదాత సుఖీభవ' పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం ద్వారా రైతులు తమ వ్యవసాయ పనులకు అవసర మైన పెట్టుబడిని సమకూర్చు కుని, ఆర్థిక స్థిరత్వం సాధించ గలరు. రాష్ట్రవ్యాప్తంగా రైతన్న లు ఈ పథకం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు," అని అన్నారు.రైతు సంఘ నాయకులు మాట్లాడుతూ, "ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయ కత్వంలో రైతుల సంక్షేమం కోసం అనేక చర్యలు చేపడుతున్నారు. ఈ పథకం ద్వారా చిన్న, సన్న కారు రైతులతో పాటు కౌలు రైతులకు కూడా ఆర్థిక సహాయం అందుతుండటం ఆనంద దాయకం," అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కూటమి నేతలు, రైతు సంఘ ప్రతినిధులు ప్రభుత్వనిర్ణయాన్ని స్వాగతిస్తూ, రైతుల జీవనోపాధి కి ఈ పథకం గొప్ప తోడ్పాటుని స్తుందని కొనియాడారు.ఈ కార్యక్రమం రైతుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపడంతో పాటు, రాష్ట్ర ప్రభుత్వం పట్ల విశ్వాసా న్ని పెంపొందించింది. రైతులు తమ వ్యవసాయ కార్యకలాపా లను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ఈ ఆర్థిక సహాయం దోహదపడనుందని అందరూ ఆశాభావం వ్యక్తం చేశారు.

# భవిష్యత్తులో సోషల్ మీడియా రాజీనామాలపై ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆగ్రహం

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, ఆగస్టు 3 (రిపబ్లిక్ న్యూస్)** ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆదివారం నాడు తన కార్యాలయం నుంచి ఒక ప్రకటనలో మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో సోషల్ మీడియా వేదికగా రాజీనామా లు ప్రకటించడం ఒక ఆనవాయి తీగా మారిపోయింది. రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు తమ రాజీనామాలను సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ల ద్వారా ప్రకటించడం సర్వసాధారణంగా మారింది. అయితే, ఈ పరిణా మంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటువంటి సోషల్ మీడియా రాజీనామాలను చూస్తూ ఊరుకోవడం, సహించ డం లేదా ఉపేక్షించడం అనేది జరగదని ఆమె స్పష్టం చేశారు.

సోషల్ మీడియా ద్వారా రాజీనామాలు ప్రకటించడం వల్ల రాజకీయ వ్యవస్థలో అస్థిరత ఏర్పడుతుందని, ఇది ప్రజల్లో గందరగోళం సృష్టిస్తుందని తెలియజేస్తూ. రాజీనామా వంటి కీలక నిర్ణయాలు సోషల్ మీడియాలో ప్రకటించడం కంటే, అధికారిక వేదికల ద్వారా, నిర్మాణాత్మకంగా చర్చించి, పార్టీ అధిష్టానంతో సంప్రదించి తీసు కోవాలని ఆమె సూచించారు.





"సోషల్ మీడియా రాజీనామాలు కేవలం రాజకీయ డ్రామాగా మారుతున్నాయి. ఇవి ప్రజల్లో అపనమ్మకాన్ని పెంచడమే కాకుండా, పార్టీల అంతర్గత క్రమశిక్షణను దెబ్బతీస్తాయి. ఇటువంటి చర్యలను ప్రభుత్వం గానీ, పార్టీ అధిష్టానం గానీ సహించదు," అని తంగిరాల సౌమ్య మండిపడ్డారు. ఆమె మాటల్లో, రాజకీయ నాయకులు తమ బాధ్యతలను సమర్థవం తంగా నిర్వర్తించాల్సిన అవసరం ఉందని, సోషల్ మీడియాను రాజీనామాల కోసం ఉపయోగించడం వల్ల ప్రజాస్వామ్య విలువలు దెబ్బతింటాయని ఆమె వాపోయారు. పార్టీలో కష్టపడి నా ప్రతిఒక్కరికి వారి కష్టానికి తగిన న్యాయం, గుర్తింపు తప్ప కుండా ఉంటుంది. అలాగే వివిధ వార్డుల్లో మనం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలకు సంబంధించిన అభివృద్ధి పనులు కూడా ప్రాధాన్యత క్రమంలో తప్పక నూరు శాతం పూర్తవుతాయని అందులో ఎలాంటి సందేహం అవసరం లేదని కూటమి ప్రభుత్వం ప్రజాప్రభుత్వమని తెలియజేస్తూ, ఎటువంటి ఇబ్బంది ఉన్న అధిష్టానం దృష్టికీ తీసుకురావాలని సూచించారు.

ఈ సందర్భంగా, ఆమె సోషల్ మీడియా దుర్వినియోగాన్ని ఖండిస్తూ, దాని నియంత్రణకు కఠిన చర్యలు అవసరమని పేర్కొన్నారు. రాజకీయ నాయకులు సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా ఉపయోగిం చాలని, ప్రజలకు సరైన సమాచారం అందించడంతో పాటు, పారదర్శకతను కాపా డాలని తంగిరాల సౌమ్య పిలుపునిచ్చారు. ఆమె మాట ల్లోని దృఢత, సోషల్ మీడియా రాజీనామాలపై ఆమె గట్టి వైఖరిని స్పష్టంగా తెలియ జేశారు. సోషల్ మీడియా వేదిక గా చేసే రాజీనామాలను కూడా ఆమోదించడానికి వెనుకాడబో మని ఈ విషయంలో ప్రభుత్వం పార్టీ అధిష్టానం తీసుకోబోయే చర్యలు చాలా కఠినంగా ఉంటాయని స్పష్టం చేశారు.

# కుప్పంలో రాజ్యాంగ పరిరక్షణ యాత్ర అనుమతులను రద్దు చేసిన పోలీసు అధికారులు

## ఉద్యమకారుల మీద పోలీసులు కేసులు పెడతామని బెదిరింపులు









**కుప్పం రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 3**
రాజ్యాంగంపై అవగాహన రాజ్యాంగ పరిరక్షణ యాత్ర ప్రారంభించిన మాల ఉద్యోగాల సంక్షేమ సంఘం మరియు మాల జేఏసీ నాయకులు
శ్రీ నారా చంద్రబాబు నాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పంలో3 /8 /2025 ఆదివారం ఉదయం 10 గంటలకు కుప్పం నడిబొడ్డున డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహముకు పూలమాలవేసి యాత్రను ప్రారంభించిన నాయకులు యాత్ర యొక్క లక్ష్యమును వివరించిన తల్లిబిల్లి అశోక్ బాబు రాష్ట్ర మాల ఉద్యోగ సంక్షేమ సంఘం అధ్యక్షులు

1.ప్రవేట్ సంఘంలో రిజర్వేషన్ అమలు చేయాలి
2. దళిత క్రైస్తవులకు రిజర్వేషన్ అమలు చేయాలి
3. పెరిగిన ఎస్సీ జనాభా కు అనుగుణంగా 20% రిజర్వేషన్ పెంచాలి
4. దళితుల మీద జరుగుతున్నటువంటి దాడులను వ్యతిరేకిస్తూ
5. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు ఇచ్చినటువంటి రిజర్వేషన్లను హక్కులు కాపాడుకోవడానికి

నీలి జెండా భావాజాలం కలిగినటువంటి నిజమైన వారు అంబేద్కర్ వారసు అందరము పార్టీలకి వర్గానికి ఆర్గనైజేషన్ కి అతీతంగా మన దళిత బిడ్డల భవిష్యత్తుకై కలిసి ముందు అడుగులు వేద్దాం కదిలిరండి అంటూ అశోక్ బాబు చెన్నకేశవ యనమల సుదర్శన్ బహుజనసేన రాష్ట్ర కార్యదర్శి గోవిందప్ప జిల్లా అధ్యక్షులు బుర్ర సతీష్ జిల్లా ఉపాధ్యక్షులు కుమార్ పలు జిల్లాల నుండి ఇక్కడికి విచ్చేసినటువంటి అందరూ నాయకులు ఉద్యమ సోదరులు కలిసి పిలుపునిచ్చారు వీరి ఆధ్వర్యంలో మాజీ కాంగ్రెస్,మంత్రివర్యులు చింతా మోహన్,గారు పచ్చ జెండా ఊపి యాత్రను ప్రారంభించారు యాత్ర కొనసాగుతుండగా హఠాత్తుగా పోలీస్ శాఖ వారు మీకు ఇచ్చినటువంటి పర్మిషన్ రద్దు చేయబడినది కనుక మీరు యాత్రను నిలిపివేయాలని ఆజ్ఞాపించడం జరిగింది యాత్రను కొనసాగించకూడదని పోలీస్ సిబ్బందితో ఉండడంతో తాత్కాలికంగా యాత్రను నిలపడమైనది

# ఫోన్ నుంచే జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు!

**నమోదు, సవరణ, డౌన్‌లోడ్‌కు అవకాశం.. నకిలీలకు చెక్..**

**పారదర్శకంగా సేవలు**

**కొత్త విధానంపై జీహెచ్ఎంసీ కసరత్తు**

**కేంద్ర ప్రభుత్వ సీఆర్ఎస-ఓఆర్‌జీఐ అనుసంధానానికి ప్రతిపాదనలు**

**సర్కారు ఆమోదిస్తే అందుబాటులోకి..**

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 3అవకతవకలకు ఆస్కారం లేని, పారదర్శకంగా జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు జారీ చేసే నూతన విధానం అమలుకు జీహెచ్ఎంసీ కసరత్తు వేగవంతం చేసింది. మీ సేవా కేంద్రాలకు వెళ్లకుండా మొబైల్, వెబ్ ద్వారా పౌరులు నేరుగా సర్టిఫికెట్ల కోసం నమోదు, సవరణకు దరఖాస్తు, డౌన్‌లోడ్ చేసుకునే సదుపాయం కల్పించేలా అధునాతన సాంకేతికతను అందుబాటులోకి తీసుకువస్తోంది. నకిలీ



జనన, మరణ ధ్రువీకరణ పత్రాల జారీకి చెక్ పెట్టడంతో పాటు సంబంధిత అధికారి పరిశీలన అనంతరమే జనన, మరణ ధ్రువీకరణ పత్రాలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నారు. ఇందుకోసం భారత రిజిస్ట్రార్ జనరల్ కార్యాలయం (ఓఆర్‌జీఐ) పరిధిలోని సివిల్ రిజిస్ట్రేషన్ సిస్టమ్ (సీఆర్ఎస)లోకి మారాలని భావిస్తున్నారు. ఈ ప్రతిపాదనకు ఇప్పటికే పురపాలక శాఖ ఆమోదం తెలుపగా సర్కారు గ్రీన్ సిగ్నల్ ఇవ్వాల్సి ఉంది. ఈ ఫైల్ డైరెక్టర్ హెల్త్ (డీహెచ్) నుంచి వైద్యారోగ్య శాఖ ముఖ్య కార్యదర్శికి వెళ్లిందని, అక్కడి నుంచి సర్కారుకు పంపాల్సి ఉంటుందని ఓ అధికారి తెలిపారు. ఏటా జీహెచ్ఎంసీ పరిధిలో 2 లక్షల వరకు జననాలు, 60 వేల నుంచి 70 వేల వరకు మరణాలు నమోదవుతున్నాయి.

మెరుగైన పౌరసేవల కోసమంటూ గతంలో తక్షణ ఆమోదం అవకాశాన్ని కల్పించారు. దీన్ని కొన్ని మీ సేవా కేంద్రాల నిర్వాహకులు, జీహెచ్ఎంసీ ఉద్యోగులు దుర్వినియోగం చేశారు. సుమారు 26 వేల నకిలీ జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు జారీ చేశారు. ఈ తరహా అక్రమాలకు చెక్ పెట్టేలా కేంద్ర ప్రభుత్వ పోర్టల్‌తో అనుసంధానం కావాలని రెండున్నరేళ్లుగా జీహెచ్ఎంసీ కసరత్తు చేస్తోంది. గత ప్రభుత్వం అంగీకరించకపోవడంతో కాంగ్రెస్ సర్కారు వచ్చాక ప్రతిపాదన తిరిగి తెరపైకి వచ్చింది. జనన, మరణాల నమోదుకు ఓఆర్‌జీఐ దేశమంతటా ఏకీకృత సాఫ్ట్‌వేర్ వినియోగిస్తోంది. ఇప్పటికే దీనిని ఆంధ్రప్రదేశ్, బిహార్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ అమలు చేస్తున్నాయి. ప్రస్తుతం జనన, మరణ ధ్రువీకరణ పత్రాల జారీ కోసం సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ సాంకేతిక సేవలు అందిస్తోంది. ఆ సంస్థకు జీహెచ్ఎంసీ ఏటా రూ.5 కోట్ల వరకు చెల్లిస్తోంది. సీఎసఆర్-ఓఆర్‌జీఐ సాంకేతిక సేవలను ఉచితంగా వినియోగించుకునే అవకాశం ఉంటుంది.

# ప్రమాణ పూర్తిగా ఇకపై వివాదాలకు గొడవలకు దూరంగా ఉంటాం

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ క్రైమ్, ఆగస్టు 3 (రిపబ్లిక్ న్యూస్)** కేసుల నేపథ్యంలో సమశ్యాత్మక వివాదాల్లో చర్యలలో పాల్గొన్న వ్యక్తులు: నందిగామ పోలీస్ స్టేషన్ పరిధిలో చెడు నడత కలిగి, వివిధ కేసులలో ఎదుటి వారిపై ఇబ్బందులకు గురి చేస్తూ ఉన్న వారందరికీ ఈరోజు పోలీసు వారు కౌన్సిలింగ్ చేయడం జరిగింది. ఈ క్రమంలో వారందరూ కూడా ఇకపై ఎటు వంటి వివాదాలకు పోకుండా మంచిగా ఉంటామని ప్రమాణం చేసినారు. ఈ సందర్భంగా నందిగామ పోలీసు వారు మాట్లాడుతూ. నందిగామ టౌన్ మండల పరిధిలో అసాంఘిక కార్యక్రమాలకు తావు లేదని అటువంటి చర్యలు చేసే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామనితెలియజేశారు. నందిగామ టౌన్ సీఐ వై వి వి యల్ నాయుడు, ఇతర పోలీస్ సిబ్బంది కౌన్సెలింగ్ కార్యక్రమం లో పాల్గొన్నారు.





# ముఖ్యమంత్రి సహాయ నిధి (సి యమ్ ఆర్ ఎఫ్) ద్వారా లబ్ధిదారులకు చేకూరిన సహాయం

**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, ఆగస్టు 3 (రిపబ్లిక్ న్యూస్)** జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య తన ప్రజాప్రతినిధి ధర్మాన్ని నిబద్ధతగా నిర్వర్తిస్తూ, వైద్య ఖర్చులతో బాధపడుతున్న పేద, మధ్య తరగతి కుటుంబాల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి (సి యమ్ ఆర్ ఎఫ్) ద్వారా ప్రభుత్వ సహాయాన్ని అందేలా చేశాడు. ఈ సందర్భంగా మొత్తం ?2,24,316 విలువైన చెక్కులు ఏడుగురు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ చెక్కులు తాతయ్య స్వగృహంలో నిర్వ హించిన కార్యక్రమంలో చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఆయా కుటుంబాల ముఖాల్లో ఆనందం, కృతజ్ఞతలు దర్శనమయ్యాయి.



వైద్యం కోసం సహాయం పొందిన లబ్ధిదారులు:

1. ఎస్.కె. రహిమతున్ %– ?%11,000 (షేర్ మహమ్మద్ పేట)
2. కట్ట తులసమ్మ %– ?%48,405 (షేర్ మహమ్మద్ పేట)
3. బాణాల తిరుపతమ్మ %– ?%48,660 (తొర్రగుంటపాలెం)
4. ఎస్.కె. భార్యా హుస్సేన్ %– ?%23,161 (తిరుమలగిరి)
5. రావూరి లలిత %– ?%23,400 (గండ్రాయి)
6. కుంభం దయాకర్ రావు %– ?%20,524 (జగ్గయ్యపేట టౌన్)
7. కన్నె కంటి సాయినాథ్ %– ?%24,000 (జగ్గయ్యపేట టౌన్)

ఈ కార్యక్రమం ద్వారా మానవీయతకు ప్రాధాన్యత నిచ్చే పాలనకు తాతయ్య నిలువెత్తు ఉదాహరణగా నిలిచారు. ప్రభుత్వ పథకాలను అందరికీ చేరేలా చేయడంలో ఆయన కృషి ప్రశంసనీయం.

ఈ కార్యక్రమంలో కట్టా వెంకట నరసింహారావు, మైనేని రాధాకృష్ణ, షేక్ సుభాని, ముత్తినేని అశోక్, సయ్యద్ అస్లాం, సోమ్లా నాయక్, పల్లెబోయిన నాగరాజు, జ్వాల నాయక్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈ నెల 4వ తేదీ సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వినతుల స్వీకరణ

## - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, ఆగస్టు 3 (రిపబ్లిక్ న్యూస్)** ఈ నెల 4వ తేదీ సోమవారం కలెక్టరేట్ లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగు తుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారానికి పీజీఆర్ఎస్ ద్వారా అర్జీల స్వీకరణ చేపట్ట నున్నట్టు తెలిపారు. కలెక్టరేట్, డివిజన్, మునిసిపల్, మండల కేంద్రాల్లో సంబంధిత అధికారు లు ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. అదేవిధంగా అర్జీదారు లు తమ అర్జీలను **Meekosam.ap.gov.in** వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చుని నమోదైన అర్జీల స్థితి, సంబంధిత సమాచారం తెలుసుకునేందుకు 1100 కి నేరుగా కాల్ చేయవచ్చున్నారు.

# విజయవాడలో కేశినేని శివనాథ్ (చిన్ని) జన్మదిన వేడుకలు





**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, ఆగస్టు 3 (రిపబ్లిక్ న్యూస్)** విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) జన్మదిన వేడుకలు ఆదివారం విజయవాడలో ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, ఆయన సోదరులు శ్రీరాం సాయి ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు జన్మదిన కేక్ కట్ చేసి, శివనాథ్ కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.వేడుకలో తెదేపా నాయకులు కొఠారి సత్యనారాయణ ప్రసాద్, తోట నాగమల్లేశ్వరరావు, పెనుగొండ రాజీవ్ తదితరులు పాల్గొని జన్మదిన ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు.

# ముత్యాలమ్మ అమ్మవారికి శ్రావణ మాసం బోనం సమర్పించిన సామినేని దంపతులు.





**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, ఆగస్టు 3 (రిపబ్లిక్ న్యూస్)**శ్రావణమాసం సందర్భంగా జగ్గయ్యపేట పట్టణంలోని మార్కండేయ బజార్ నందు వేంచేసియున్న ముత్యాలమ్మ వారి దేవస్థానం నందు ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను వారి సతీమణి సామినేని విములా భాను అమ్మవారికి బోనం సమర్పించారు ఆలయ అర్చకు లు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు అందించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఉదయభాను దంపతులను ఘనంగా సత్కరించారు.

# వధూవరులను ఆశీర్వదించిన డాక్టర్ మొండితోక జగన్మోహనరావు



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, ఆగస్టు 3 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ పట్టణంలో బాణావత్ హరి - హేమలత దంపతుల వివాహ రెసెప్షన్ కార్యక్రమంనికి నందిగామ మాజీ శాసన సభ్యులు మొండితోక జగన్మోహనరావు పార్టీ నాయ కులతో కలసి హాజరై వధూ వరులను ఆశీర్వదించి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసారు.

# కేశినేని శివనాథ్ (చిన్ని) కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే సౌమ్య



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, ఆగస్టు 3 (రిపబ్లిక్ న్యూస్)**
ఆదివారం నాడు విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) పుట్టినరోజు వేడుక సందర్భంగా తిరువూరు శాసనసభ్యులు కోలికపూడి శ్రీనివాసరావు నందిగామ నియోజకవర్గ తెదేపా నేతలతో కలిసి కేశినేని శివనాథ్ (చిన్ని) పుట్టినరోజు వేడుకలలో పాల్గొని కేకు కట్ చేసి శివనాథ్ (చిన్ని)కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య. కార్యక్రమంలో కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి వెంకట సత్యనారాయణ బాబు, మున్సిపల్ చైర్పర్సన్ మండవ కృష్ణకుమారి, తెదేపా నేతలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ నిర్వహించిన జువ్వడి కృష్ణారావు



**మెట్ పల్లి, ఆగస్టు 3 :- (రిపబ్లిక్ న్యూస్ )**
కోరుట్ల నియోజకవర్గ మెట్టుపల్లి పట్టణంలో ఈరోజు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి స్థానిక ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు భూమి పూజ నిర్వహించారు ఈ కార్యక్రమంలో జువ్వా డి కృష్ణారావు వెంట స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెట్టి లింగం తీపి రెడ్డి అంజిరెడ్డి విభజన కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేశం బెజ్జరపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ



**రాయికల్. రూరల్ ఆగస్టు 03( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ మండలం వీరాపూర్ గ్రామంలో బండి తిరుపతి బత్తుల మల్లవ్వ లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరైన సందర్భంగా భూమిని చదును చేసి ముగ్గు పోసి అధికారులు వచ్చి కొబ్బరికాయ కొట్టడం జరిగింది ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ప్రారంభించిన హౌసింగ్ ఏఈ తిరుమల ఏ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ బి స్వర్ణ ఇందిరమ్మ కమిటీ సభ్యులు సోమ వెంకటేష్ దుంపల నర్సారెడ్డి మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పలువురు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది

# విశ్వబ్రాహ్మణ సంఘం కార్యవర్గ నియామకం



**జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 03( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గాన్ని సంఘ సభ్యులంతా ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సీపెల్లి శంకర్, ప్రధాన కార్యదర్శిగా నాగసముద్రాల శ్రీనివాస్, కోశాధికారిగా మడుప మనోహర్, ఉపాధ్యక్షుడిగా సింహరాజు సత్యనారాయణ, గౌరవాధ్యక్షులు గా ఎర్రోజు వెంకటాచారి నియమితులయ్యారు. అనంతరం సంఘ సభ్యుల సమక్షంలో నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేశారు.

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన విజ్ఞం హై స్కూల్ విద్యార్థులు



**రాయికల్. ఆగస్టు 03.( రిపబ్లిక్ న్యూస్)**జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం మెట్టుపల్లి మినీ స్టేడియం లో నిర్వహించిన అథ్లెటిక్స్ పోటీలలో రాయికల్ లోని విజ్ఞం హై స్కూల్ విద్యార్థులు చిదుమల్ల శాన్విక అండర్ 12 గర్ల్స్ లాంగ్ జంప్ విభాగం లో ప్రథమ స్థానం, 60 మీ పరుగు లో ద్వితీయ స్థానం, గణపతి కళ్యాణ్ కృష్ణ అండర్ 12 బాయ్స్ లాంగ్ జంప్ లో ద్వితీయ స్థానం సాధించి జనగాం లో జరిగే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారని, జగిత్యాల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్య రెడ్డి తెలిపారు. ఎంపికైన క్రీడాకారులను విజ్ఞం హై స్కూల్ ప్రిన్సిపాల్ ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి, డైరెక్టర్ నివేదిత రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయుడు రవిష్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు అభినందించారు.

# స్థానిక సంస్థల ఎన్నికలను తలపించేలా పద్మశాలి ఎన్నికలు

## ...రసవత్తరంగా పద్మశాలి ఎన్నికలు ...అధ్యక్షులుగా భోగ రాజేశం



**రాయికల్. ఆగస్టు 03( రిపబ్లిక్ న్యూస్ )**
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో నీ స్థానిక సంస్థల ఎన్నికలను తలపించేలా రాయికల్ పట్టణ పద్మశాలి సేవా సంఘం ఎన్నికలు ఆదివారం పద్మశాలి సేవా సంఘం కళ్యాణ మండపంలో జరిగాయి. అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి,కోశాధికారి, ఉపాధ్యక్ష బరిలో నిలిచిన అభ్యర్థులు పోటాపోటీగా ప్రచారం నిర్వహించారు. గత పది రోజులుగా కుటుంబ సభ్యులతో కలిసి బరిలో నిలిచిన అభ్యర్థులు ఓటర్ల ఇంటింటికి వెళ్లి ఓట్లను అభ్యర్థించారు. అభ్యర్థులు అధిక ఓట్లు సంపాదించాలని ఓటర్లను ప్రసన్నం చేసేందుకు ప్రచారం చేస్తూ ఎన్నికల రోజైన ఆదివారం వృద్ధులు, వికలాంగులను ఆటోలపై తరలించి ఓటు హక్కును వినియోగింప చేశారు. పోలింగ్ కేంద్రం వద్ద బరిలో నిలిచిన అభ్యర్థులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు స్థానిక సంస్థల ఎన్నికలను తలపించాయి. పద్మశాలి సంఘం ఎన్నికల అధ్యక్ష బరిలో భోగ రాజేశం,గాజంగి అశోక్, ప్రధాన కార్యదర్శి బరిలో మామిడాల లక్ష్మీనారాయణ, కడకుంట్ల నరేష్,కోశాధికారిగా బ రిలో ఆడెపు నరసయ్య,కడకుంట్ల ప్రభాకర్,సామల్ల సత్యనారాయణ,ఉపాధ్యక్షులుగా దాసరి గంగాధర్, మామిడాల రాజేందర్,మిట్టపెల్లి జగదీశ్వర్,శ్రీపతి లక్ష్మీనారాయణ నిలిచారు. కాగా హోరాహోరీగా జరిగిన ఎన్నికల్లో అధ్యక్షులుగా భోగ రాజేశం,ప్రధాన కార్యదర్శిగా కడకుంట్ల నరేష్,కోశాధికారిగా ఆడెపు నర్సయ్య,ఉపాధ్యక్షులు దాసరి గంగాధర్ లు ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులు గా దాసరి రామస్వామి,ఎలిగేటి రాజ్ కిషోర్, సింగని రామదాస్, గాజంగి రాజేశం, భూమేశ్వర్,సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# వినియోగ దారులకు నాణ్యమైన భోజనం అందించాలి...

## గౌరమ్మ వంటిల్లు రెస్టారెంట్, ప్రారంభించిన కాంగ్రెస్ నాయకుడు జువ్వాడి కృష్ణ రావు



**మెట్‌పల్లి:- ఆగస్టు 3, (రిపబ్లిక్ న్యూస్ )**రెస్టారెంట్ కు వచ్చే వినియోగదారులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణ రావు అన్నారు. ఆదివారం రాంపెల్లి నాగేశ్వర్ పట్టణంలోని కొత్త బస్టాండ్ ఎదురుగా ఏర్పాటు చేసిన గౌరమ్మ వంటిల్లు రెస్టారెంట్, మెస్ ను కృష్ణారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా రెస్టారెంట్ కిచెన్, పరిసరాలను పరిశీలించారు. యువత వ్యాపారాలు చేస్తూ ఉపాధిని పొందుతూ ఉన్నతంగా ఎదగాలని అన్నారు. రెస్టారెంట్ లో నాణ్యమైన భోజనాన్ని అందించి వినియోగదారుల ఆధార అభిమానాలు పొందాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం, మండల అధ్యక్షుడు తిప్పిరెడ్డి అంజి రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బెజ్జారపు శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జెట్టి లక్ష్మణ్, మండల అధ్యక్షుడు పుల్లూరి వెంకటేష్, కంబ సురేష్, ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా అధ్యక్షుడు భూరం సంజీవ్, ప్రధాన కార్యదర్శి మహ్మద్ అజీమ్, మాజీ అధ్యక్షుడు ఆగ సురేష్, అమ్మచారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ పుల్ల శ్రీనివాస్ గౌడ్, ఏనుగందుల ఉదయ్ కుమార్, తోట అజయ్, హరీష్ హిందూ, నాగార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# మెగాస్టార్ జన్మదినాన్ని పురస్కరించుకుని మెగా డాన్స్ పోటీలు





**రాయికల్. ఆగస్టు 03.( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లాలోని ఆగష్టు 22న మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకొని అఖిల భారత చిరంజీవి యువత పిలుపు మేరకు జగిత్యాల జిల్లాలోని, ఇషా స్కూల్ ఆఫ్ నాలెడ్జ్ అరవింద్ నగర్ పాఠశాలలో జగిత్యాల జిల్లా చిరంజీవి యువత ఆధ్వర్యంలో మెగా డాన్స్ పోటీలు నిర్వహించారు. ఈ వేడుకలలో ముఖ్య అతితులుగా జనసేన పార్టీ జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జి బెక్కం జనార్దన్, జనసేన జగిత్యాల మహిళా విభాగం అధ్యక్షురాలు మొగులోజి విజయ, గ్రాండ్ మాస్టర్ టెక్నో శ్రీధర్, సీనియర్ హైకోర్టు అడ్వకేట్ కట్ట రమేష్, ఎక్సైజ్ డిపార్ట్మెంట్ ఎస్సై వంగ రవి రెడ్డి, జర్నలిస్ట్ మరియు సీనియర్ కొరియోగ్రాఫర్ మల్యాల సతీష్ కుమార్, జగిత్యాల జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు ఎండీ పాషా, వైస్ ప్రెసిడెంట్ నాగుల శ్యామ్ గౌడ్, జగిత్యాల టౌన్ ప్రెసిడెంట్ వోద్నాల రాజేష్, డైరెక్టర్ లు, అలిశెట్టి వెంకటేష్,పెండెం గంగాధర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# రాయికల్ లో కత్తిపోట్ల కలకలం



**రాయికల్. ఆగస్టు 03( రిపబ్లిక్ న్యూస్)**
రాయికల్ పట్టణంలో మత్తడి వాడకు చెందిన చిట్యాల లక్ష్మీ నరసయ్య(60) సంవత్సరములు తన కన్న కొడుకు చేతిలో గత నెల జులై 29 తేదీ నాడు కత్తిపోట్లకు గురి అయినాడు. కత్తిపోటుకు గురి అయిన వ్యక్తిని వరంగల్ ఎం జి ఎం హాస్పిటల్ కి తరలించారు. గత 06 రోజుల నుండి చికిత్స పొందుతున్న వ్యక్తి చిట్యాల లక్ష్మి నరసయ్య ఈరోజు మరణించడం జరిగింది. రాయికల్ పట్టణంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.



# తెలంగాణ ఉత్తమ ఎంపీపీ గా బాలేశ్వర్ గుప్తా.

## అవార్డు అందించిన లలితకళా సమాఖ్య

**యాలాల ఆగస్టు 3 (రిపబ్లిక్ న్యూస్)**
వికారాబాద్ జిల్లా యాలాల మండలం మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా కు తెలంగాణ ఉత్తమ సేవా ఎంపిపి అవార్డు అందుకున్నారు. లలిత కళా సమాఖ్య సాంస్కృతిక సేవా సంస్థ 31వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఆదివారం హైదరాబాద్ చిక్కడపల్లి లోని త్యాగరాయ గాన సభ లో 9 రాష్ట్రాలకు సంబంధించిన అన్ని రంగాల కళాకారులకు అవార్డ్ ల ప్రధానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ రుద్రరాజు పద్మరాజు , సినిమా రంగ ప్రముఖులు శివాజీ రాజా, జనార్దన్ రావు పాల్గొన్నారు. ఈ సభ లో వివిధ రంగాలకు చెందిన వ్యక్తులను ఆహ్వానించారు ఈ మేరకు యాలాల మాజీ ఎంపీపీ తాళ్ళ పల్లి బాలేశ్వర గుప్తా తెలంగాణ ఉత్తమ ఎంపీపీ అవార్డు కు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా ఆయన కు ఉత్తమ ఎంపీపీ అవార్డు ను అందించారు. ఈ సభకు అధ్యక్షత గా ధారా లక్ష్మణ్ వహించాడు. ఉత్తమ ఎంపీపీ అవార్డు కు ఎంపికయినా బాలేశ్వర్ గుప్తా కు మూడు అడుగుల షీల్డ్, సువర్ణ కంకణం, మెడలో గోల్డ్ మెడల్, తో శాలువా పూలకిరీటంతో సత్కరించారు. ఎంపీపీ గా బాలేశ్వర్ గుప్త అందించిన సేవలకు గాను బాలేశ్వర్ గుప్తా కు సత్కారం జరిగింది. అనంతరం పలువురు బాలేశ్వర్ గుప్తకు శుభాకాంక్షలు తెలియజేసి అందరూ అభినందించారు.



# ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం



**జగిత్యాల జిల్లా ప్రతినిధి,ఆగస్టు 03( రిపబ్లిక్ న్యూస్)**
దేశవ్యాప్తంగా కోట్లాది రైతులకు భరోసానిచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం 20వ విడత కింద రైతుల ఖాతాలలో నేరుగా డబ్బు జమ చేయడం హర్షించదగిన విషయమని బిజెపి రాష్ట్ర నాయకుడు మంచే రాజేష్ అన్నారు. ఆదివారం జగిత్యాల జిల్లా బుగ్గారం మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకుడు మంచే రాజేష్ మాట్లాడుతూ, "రైతుల కష్టాన్ని అర్థం చేసుకుని 9.7 కోట్ల రైతుల ఖాతాలో 20వేల కోట్ల రూపాయలు పెట్టుబడి సాయం అందించడం ద్వారా వారి జీవితాలలో వెలుగులు నింపాలన్నదే బిజెపి కేంద్ర ప్రభుత్వ ప్రధాన ఆశయమని అన్నారు. రైతుల ఖాతాల్లో నేరుగా సాయం జమ కావడం ఒక్క బిడ్డ లాంటి మోదీ నైతికతకు నిదర్శనమని కొనియాడారు. ఇలాంటి గొప్ప రైతు సంక్షేమ పథకాలను ముందుకు తీసుకెళ్లడంలో బిజెపి ప్రభుత్వం చూపుతున్న పట్టుదల అభినందనీయమని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ప్రధాన కార్యదర్శి దొనకంటి అనిల్, ఉపాధ్యక్షులు, కప్పల నరేష్, బండారు సత్తయ్య, కార్యదర్శి ఆకుల రాజు, సుంకం ప్రశాంత్, కేతిరెడ్డి రవీందర్ రెడ్డి, భారతపు సంజీవ్, అడ్డగట్ట మహేష్, కందుకూరి లచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఎఐసిసి ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ లకు

# ఘనస్వాగతం పలికిన జువ్వాడి కృష్ణారావు



**మెట్ పల్లి, ఆగస్టు 3 :- (రిపబ్లిక్ న్యూస్)**
తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అఖిల భారత కాంగ్రెస్ కమిటీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ లకు కోరుట్ల నియోజకవర్గం లోని మల్లాపూర్ మండలంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జు వ్వాడి కృష్ణారావు ఘన స్వాగతం పలికారు రోడ్డు మార్గంలో మెట్పల్లి మల్లాపూర్ మండలల మీదుగా నిర్మల్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గం లో పాదయాత్రకు బయలుదేరిన మహేష్ కుమార్ గౌడ్ మీనాక్షి నటరాజన్ కు మండలంలోని ఓబులాపూర్ లో జువ్వాడి కృష్ణారావు నాయకత్వంలో ఘన స్వాగతం పలికి పూలమాల శాలువాతో ఘనంగా సత్కరించారు అనంతరం ఖానాపూర్ నియోజకవర్గం లోని సుర్జాపూర్ నుండి పాదయాత్ర ప్రారంభంకా గా సుర్జాపూర్ లో వీడ్కోలు పలికారు ఈ కార్యక్రమంలోజువ్వా డి కృష్ణారావుతోపాటు మల్లాపూర్ కోరుట్ల మండలాల కాంగ్రెస్ పార్టీ శాఖల అధ్యక్షులుపుంద్ర శ్రీనివాస్ రెడ్డి కొంతం రాజం మల్లాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అంతడు పు ల పుష్పలత నరసయ్య మహిపాల్ రెడ్డి మాజీ సర్పంచ్లు చల్ల పద్మ లింగమ్ ముద్దం రాజేందర్ రెడ్డి నందు మండల బీసీ సెల్ అధ్యక్షులు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారం కోల్పోయిన తర్వాత జెడ్పిటిసి సంధిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి

# మతి కోల్పోయి మాట్లాడుతున్నారు..



**మల్లాపూర్: ఆగస్టు 03, రిపబ్లిక్ న్యూస్:-**
మల్లాపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు అంతడుపుల నర్సయ్య పత్రిక సమావేశంలో మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ధర్మపురి దేవాదాయకమిటీ చైర్మన్ గా పనిచేసి, ప్రజల మన్ననలు పొందుతూ ఉన్నాడు... మాజీ జెడ్పిటిసి సంధి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి స్థాయిని మర్చిపోయే మాట్లాడటం సరైనది కాదు..మీ నాయకునికి ఏమి తెలియదు మీరు 5సంవత్సరాలు జడ్పీటీసీ గా చేసిన నికు ఇంగీత జ్ఞానం లేకుండా సంస్కారం లేకుండా మాట్లాడుతున్నావు. మీ నాయకుడు నేర్పిన సంస్కారం ఇదేనా! మండల బీసీ సెల్ అధ్యక్షులు వర్ద సురేష్ మాట్లాడుతూ నీ ఎమ్మెల్యే జింకు ఉంటేనే యూరేయ ఇస్తున్నారని అబద్దం మాటలు మాట్లాడినందుకు మా నాయకుడు కృష్ణారావు మాట్లాడుతూ మీరు రైతు వేదిక ఐలాపూర్ వద్దకు వస్తే రైతుల దగ్గర దాని గురించి మాట్లాడతానని చెప్పడం జరిగింది. దానికి జడ్పిటిసి మీరే బిడ్డ అనిమాట్లాడారు మీ స్థాయికి నేను సరిపోతా మా ఎమ్మెల్యే ఎందుకు అని అంటారు. జెడ్పిటిసి తెలుసుకొని మాట్లాడండి మీ స్థాయి మీకు సంస్కారం కూడా లేకపాయ మీ నాయకుడు ఇదే నా నేర్పింది. నేను ఇప్పుడు చెప్తున్నా నువ్వు ఎక్కడికి వస్తావో నేను అక్కడికి వస్తా మీ స్థాయికి నేను సరిపోతా. అని మాట్లాడారు... ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పుంద్ర శ్రీనివాస్ రెడ్డి, మరిపెల్లి మల్లయ్య, కంచిరాజు, పాదకళ్ళ కిరణ్, నారాయణరెడ్డి, పల్లి రాజన్, బద్దం శంకర్ రెడ్డి, శుద్ధపల్లి మల్లయ్య, నాయకుడు పాల్గొన్నారు.

# రోడ్లు బాగు చేయండి!

## రోడ్ల దుస్థితి అద్వానంగా తయారయ్యాయి.

## డ్రైవర్లు, ప్రజాసంఘాలు రాజకీయ నాయకుల నిరసన



**యాలాల ఆగస్టు 3 (రిపబ్లిక్ న్యూస్)**తాండూరు నియోజకవర్గం లో రోడ్ల పరిస్థితి మరి అధ్వానంగా తయారై, రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయని వాహనదారులు రాజకీయ పార్టీ నాయకులు ప్రజాసంఘ నాయకులు నిరసన వ్యక్తం చేస్తూ బాగు చేయాలని డిమాండ్ చేశారు . ఆదివారం యాలాల మండలం లక్ష్మీనారాయణ చౌరస్తా నుంచి దేవనూర్ వెళ్లే రోడ్డు మార్గం లో ప్రజాసంఘ నాయకులు డ్రైవర్లు పలు రాజకీయ నాయకులు రోడ్లు బాగు చేయాలని నిరసన చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో ముఖ్యంగా యాలాల మండల కేంద్రంలో దేవనూర్ వరకు వెళ్లి రోడ్లు పూర్తిగా అద్వానంగా మారాయని అన్నారు ఈ రోడ్లను వెంటనే బాగు చేయాలని డిమాండ్ చేశారు. రోడ్లపై ప్రయాణం చేయాలంటే నరకయాతన అనుభవించవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రోడ్డును వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు మల్కయ్య, మరియు టిఆర్ఎస్ నాయకులు నాగారం పాండు, నరసింహులు యాదప్ప ఆటో డ్రైవర్లు, చిన్న ,పజిల్ ,ఎల్లప్ప నరసింహులు, తదితరులు ఉన్నారు

# సిరికొండలో కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం

## పదేళ్లలో ఒక్కగ్రామం కూడా అభివృద్ధి చెందలేదు- రాయి సెంట్రల్ సార్ మేడిలు .

**సిరికొండ 03 ఆగస్టు (ప్రజా రిపబ్లిక్ న్యూస్ ) :** సిరికొండ మండల కేంద్రంలోని మహాలక్ష్మి ఆలయ ప్రాంగణంలో కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం 52 గ్రామాలలోని, గ్రామ పటేళ్లు, రాయి సెంటర్ సార్ మెడీలు, ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ అనుబంధ సంఘాలతో కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సమావేశంలో ప్రతి గ్రామ పెద్దలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాతో సన్మానించారు. తదనంతరం కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి కమిటీ సభ్యులు అందరూ కలిసి, గ్రామ పెద్దల యొక్క సలహాలు సూచనలు తీసుకున్నారు. సంవత్సరాలుగా నిరుపేదలు ఇండ్లు లేకుండా డబుల్ బెడ్ రూమ్ కోసం ఎదురు చూస్తూ కండ్లు కాయలు కాసేలా ఎదురు చూస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 18 నెలల్లోని ప్రతి గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరిగిందని. దశబ్ద కాలంగా పెండింగ్ ఉన్న రైతుల యొక్క రుణాలను మాపి చేసిందని, గ్రామంలోని రోడ్లు వేశారని, అధికారంలో ఉన్న కాంగ్రెస్ ను గెలిపిస్తే ప్రతి గ్రామం



అభివృద్ధి చెందుతుందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో జడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచులను, భారీ మెజారిటీతో గెలిపించి కాంగ్రెస్ పార్టీకి బహుమానంగా ఇస్తామని వారు ఈ సందర్భంగా నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి గ్రామంలోని గ్రామ పెద్దల యొక్క నిర్ణయాలను తీసుకోవడం ఇప్పటివరకు ఏ పార్టీ కూడా చేయలేదని, కాంగ్రెస్ పార్టీ మా మాటకు పెద్దపీట వేయడం చాలా బాగుందని వారు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తండాలలో నాయకులు కారోభారిలు, రాయి సెంటర్ సార్ మేడిలు నారాయణపూర్ సార్ మేడి పేందూర్. సింగు, రిమ్మ తొడసం. అమృత్ రావ్, లచ్చింపూర్ బి సిడం,కృష్ణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్. ఇమామ్, మాజీ జెడ్పిటిసి చంద్రకళ రఘురాం, మైనార్టీ ప్రెసిడెంట్ రంజాన్, కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ బొడ్డు. నవీన్, బొడ్డు. దత్తు, మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ పుర్క. జంగు బాపు, దుర్వా ఆనందరావు, ప్రకాష్, గ్రామ పెద్దలు సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పిటిసిలు, తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి ఎంపీ అరవింద్ ల్యాండ్స్ నుండి పలు

## ఆలయాలకు సంఘ భవనాలకు నిధులు మంజూరు.

**మల్లపూర్ ఆగస్టు 3 (రిపబ్లిక్ న్యూస్):** ఈ రోజు మల్లాపూర్ మండలం లోని ముత్యంపేట్ – ముదిరాజ్ సంఘం భవన నిర్మాణానికి మల్లాపూర్– కురుమ సంఘం భవన నిర్మాణంనికివాల్గొండ – శ్రీ రామేశ్వర స్వామి దేవాలయం నిర్మాణంపాతదామరాజు పల్లి – పద్మశాలి సంఘం భవన నిర్మాణం....... కోసం ఎంపీబిల్యాండ్స్ నుండి



నిధులు మంజూరు అయ్యాయి. మంజూరైన ప్రొసీడింగ్ పత్రాలను మల్లాపూర్ మండల బిజెపి పార్టీ అధ్యక్షులు గోపిడి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ చిట్నేని రఘు మల్లాపూర్ మండల ఇన్చార్జి శ్ర వడ్డేపల్లి శ్రీనివాసన్ మల్లాపూర్ మండల బిజెపి ప్రబారి పీసు రాజేందర్ సంఘం సభ్యులకు అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులాల అభ్యున్నతికి బిజెపి పార్టీ ఎంపీ అరవింద్ కృషి మరువలేదని,సంఘ భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్నారని అన్నారు. బిజెపి శ్రేణులు రాబోయే పంచాయతీ స్థానిక ఎలక్షన్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని బిజెపి నాయకులు కార్యకర్తలు గడపగడప వెళ్లి కేంద్ర పథకాలను రాష్ట్ర అభివృద్ధికి అందిస్తున్న నిధుల గురించి వివరించాలని అన్నారు.



# స్థానిక ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**- బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి అమర్ నాథ్**

**జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 03 ( రిపబ్లిక్ న్యూస్ )**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలంతా కృషి చేయాలని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, ధర్మపురి నియోజకవర్గ సంపర్క అభియాన్ ఇంచార్జి సారంగుల అమర్ నాథ్ పేర్కొన్నారు. ఆదివారం ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం లోని పాతగూడూర్ గ్రామంలో బిజెపి కార్యకర్తలతో స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించగా, ముఖ్య అతిథిగా విచ్చేసిన సారంగుల అమర్ నాథ్ మాట్లాడుతూ గత పదేళ్లుగా గ్రామాల అభివృద్ధి కేంద్ర ప్రభుత్వ నిధులతోనే జరిగిందని. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు గా భావించి నిధులు మంజూరు చేసి, తెలంగాణలో గ్రామాల అభివృద్ధికి తోడ్పడిందని అన్నారు. ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు గ్రామ పంచాయతీల కు కేంద్ర ప్రభుత్వం అందించిన నిధులేనని బిజెపి పార్టీ



కార్యకర్తలంతా గడపగడపకు ప్రచారం చేస్తూ ప్రజలందరికీ క్షుణ్ణంగా వివరించాలని సూచించారు. బిజెపి కార్యకర్తలు, నాయకులు గెలుపే లక్ష్యంగా స్థానిక ఎన్నికల్లో కృషి చేస్తే, ధర్మపురి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో బిజెపి అభ్యర్థులు గెలిచే అవకాశాలు మెండుగా ఉన్నాయని, పార్టీ నాయకులు ఎన్నికలను సీరియస్ గా తీసుకొని గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ధర్మపురి నియోజకవర్గ ఇన్చార్జి కన్నం అంజయ్య, అసెంబ్లీ కన్వీనర్ కొమ్ము రాంబాబు,



మండల ఎన్నికల ప్రభారీ మేడవేని శ్రీనివాస్,మండల పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రావు హనుమంతరావు, మంచి కట్ల రవి, పొన్నం నరేష్, మేడిపల్లి రాజశేఖర్, గ్రామ బూత్ కమిటీల అధ్యక్షులు కొయ్యడ రజనీకాంత్, మిట్టపల్లి సాగర్, పార్టీ సీనియర్ నాయకులు వ్యాల్ల పున్నం రెడ్డి, బీజేవైఎం అధ్యక్షుడు జక్కుల సాగర్, జిట్టవేణి రమేష్, బిజెపి మండల పార్టీ అనుబంధ సంఘాల పదాదికారులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వాడితే చట్టపరంగా చర్యలు

## రెస్టారెంట్లు టిఫిన్ సెంటర్లు మరియు చికెన్ సెంటర్లు లో తనిఖీలు.. జరిమానాలు







**కోరుట్ల, ప్రతినిధి : ఆగస్టు 3 ,(రిపబ్లిక్ న్యూస్)**

కోరుట్ల మున్సిపల్ కమీషనర్ రవీందర్ ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణంలోని రెస్టారెంట్లు టిఫిన్ సెంటర్లు మరియు చికెన్ సెంటర్లు లో తనిఖీలు నిల్వ ఉంచిన పదార్థాలు మరియు నిషేధిత ప్లాస్టిక్ వాడకంపై పుర అధికారులు ఈరోజు తనిఖీ చేపట్టారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడుతున్న రెస్టారెంట్లు చికెన్ సెంటర్లు మరియు టిఫిన్ సెంటర్లు లకి అకస్మిక తనిఖీలు నిర్వహించి వారు వినియోగిస్తున్న సింగల్ యూస్ ప్లాస్టిక్ మరియు నిలువ ఉంచిన పదార్థాలు ను స్వాధీనం పరుచుకొని సుమారుగా 13,500/- రూపాయలు జరిమానాలు విధించడంతో పాటు బట్ట సంచులు వాడాలని తెలిపారు. దీనిని ఉదేశించి మున్సిపల్ కమీషనర్ రవీందర్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తిస్థాయిలో నిషేదించాలి లేనియెడల భారీ జరిమానాలు విధించడంతో పాటు దుకాణాలు సీజ్ చేయడం జరుగుతుంది మరియు ట్రేడ్ లైసెన్స్ లేని వారు వెంటనే తీసుకోవాలి అని ఆయన తెలపడం జరిగింది. వ్యాపార కార్యకలాపాలతో వెలువడిన చెత్తను తడి, పొడి, హానికరక చెత్తగా వేరు చేసి షాప్ వద్దకు వచ్చే మున్సిపల్ వాహనాలకు అందించాలని తెలిపారు లేనిచో %ాఔవీ%-2019 చట్టం ప్రకారం జరిమానా విధించబడును. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్లు బాలే అశోక్, రికార్డ్ అసిస్టెంట్ జగదీష్, వార్డ్ ఆఫీసర్లు మధు, రాహుల్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ జి.మహేష్, బిల్ కలెక్టర్లు, మున్సిపల్ సిబ్బంది , రమేష్,హేమంత్, మరియు జవాన్ రమేష్ మరియు రాజేష్ పాల్గొన్నారు.

## సింగరేణి యాజమాన్యానికి ఉత్పత్తిపై ఉన్న ఆరాటం

# కార్మికుల ప్రాణాలను కాపాడడంలో లేదు

**- రక్షణ కల్పించాలి, ప్రమాదాలను అరికట్టాలని ఆగస్టు 6 ఛలో మందమర్రి జీఎం కార్యాలయం ముట్టడి, ప్రజలకు, కార్మికులకు సిపిఎం పిలుపు.**

**- సంకే రవి సిపిఎం పార్టీ మంచిర్యాల జిల్లా కార్యదర్శి**

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 03. (ప్రజా రిపబ్లిక్ న్యూస్) :**



కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రైవేటీకరణ, విధానాల మూలంగా సింగరేణి సంస్థలో పర్మనెంట్, కాంట్రాక్టు కార్మికులు తమ ప్రాణాలను కోల్పోవడం జరుగుతుంది. సింగరేణి యాజమాన్యం గొప్పలు చెప్పుకోవడం కోసం ఉత్పత్తి, లాభలపై శ్రద్ధ పెట్టీ మొత్తం రక్షణ వ్యవస్థను, సూత్రాలను గాలికి వదిలేశారు. పని ప్రదేశాల్లో ఎలాంటి రక్షణ లేదు, అనేకమంది కార్మికుల ప్రాణాలు పోతున్న, గాయాల పాలౌతున్న సింగరేణి యాజమాన్యానికి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చీమ కుట్టినట్లు కూడ లేదని సింగరేణిలో సంస్థలో పని చేస్తున్న అన్ని విభాగాల పర్మనెంట్, కాంట్రాక్టు కార్మికుల ప్రాణాలకు రక్షణ కల్పించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సిపిఎం అధ్వర్యంలో ఆగస్టు 6 న ఛలో మందమర్రి జీఎం కార్యాలయం ముట్టడి చేపట్టడం జరుగుతుంది. కావున ప్రజలు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని సిపిఎం మంచిర్యాల జిల్లా కమిటీ పిలుపునిస్తున్నది. ఈ సందర్భంగా వారు తెలియజేసారు.

# స్థాయిని మించిన సవాల్ చేస్తే సహించేది లేదు

**- గ్రామాల్లో యూరియా బస్తాల కొరత వాస్తవమే**

**- ఎమ్మెల్యేకు సవాల్ విసిరే స్థాయి జువ్వాడి కృష్ణారావుకు లేదు**

**- బిఆర్ఎస్ మండల అధ్యక్షులు దారిశెట్టి రాజేష్**

**కోరుట్ల, ఆగస్టు 03( రిపబ్లిక్ న్యూస్ )**

జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం లోని అనేక గ్రామాల్లో యూరియా కొరత ఉన్న మాట వాస్తవమేనని కోరుట్ల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దారిశెట్టి రాజేష్ వెల్లడించారు. ఆదివారం కోరుట్ల మండలంలోని అయిలాపూర్ రైతు వేదిక వద్ద బిఆర్ఎస్ నాయకులు, రైతులతో కలిసి విలేఖరుల సమావేశం ఆయన మాట్లాడుతూ యూరియా పంపిణీపై ఎమ్మెల్యే సంజయ్ చేసిన వ్యాఖ్యలపై కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. వాస్తవంగా రైతులకు యూరియా కొరత ఉందని, ఈ విషయంపై జిల్లా వ్యవసాయ అధికారి కూడా వివరణ ఇచ్చారని తెలిపారు. ఒక్కో పాస్ బుక్ పై ఒక్క యూరియా బస్తా కూడా రైతులకు అందడం లేదన్నారు. అయిలాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్దకు వచ్చి కాంగ్రెస్ నాయకులు వాస్తవాలు తెలుసుకోవాలని, ఇంకా కొన్ని గ్రామాల్లో జింక్ కొంటేనే యూరియా ఇస్తున్నారని స్వయంగా జిల్లా వ్యవసాయ అధికారి వెల్లడించారని తెలిపారు. ఈ విషయంపై కోరుట్ల నియోజకవర్గంలో యూరియా కొరత ఉందని, ప్రభుత్వం రైతులకు సరిపడా యూరియా అందజేయడం లేదని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. దీంతో సమస్యపై ఎలాంటి అవగాహన లేని కాంగ్రెస్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు స్పందించి కోరుట్ల నియోజకవర్గంలో యూరియా కొరత లేదని, చర్చకు రావాలని ఎమ్మెల్యే కు సవాల్



చేయడం సిగ్గుచేటని అన్నారు. మండల స్థాయి నాయకులమైన తాము ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బహిరంగ చర్చకు పిలిస్తే ఎలా వుంటుందో జువ్వాడి కృష్ణరావు కూడా ఎమ్మెల్యే సంజయ్ కు సవాల్ విసరడం అదేవిదంగా ఉందని ఎద్దేవా చేసారు. అవగాహన లేకుండా సవాల్ విసరడం మానేసి కోరుట్ల నియోజకవర్గ ప్రజలు ఐదు సార్లు తన కుటుంబాన్ని ఎందుకు ఓడించారో కృష్ణారావు ఆత్మపరిశీలన చేసుకోవాలని హితవు పలికారు. ధర్మపురి వాస్తవ్యులైన జువ్వాడి కుటుంబాన్ని ఐదు సార్లు ఎన్నికల్లో ఓడగొట్టిన కోరుట్ల నియోజవకవర్గ ప్రజలంటే ఈర్ష అని, అందుకే ప్రశాంతంగా ఉన్న కోరుట్లలో అలజడి సృష్టిచాలని జువ్వాడి కృష్ణారావు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తోట నారాయణ, పిడుగు సందయ్య, చీటి వెంకట్ రావు, వంతడుపుల అంజయ్య, కేతిరెడ్డి భాస్కర్ రెడ్డి, నర్సారెడ్డి, భూమా గౌడ్, బాబు రావు, గోపాల్, ఫహీమ్, మొలుమూరి రాజ్ మురళి, అతీక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగాన్ని బలోపేతం చేయకపోతే రాష్ట్ర ప్రభుత్వనికి తగిన గుణపాఠం తప్పదు

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 03. (ప్రజా రిపబ్లిక్ న్యూస్) :**

పి.డి.ఎస్.యూ తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశలు నగరంలో కోటగల్లి నీలం రామచంద్రయ్య భవన్ లో జరిగాయి. ఈ సందర్భంగా పీ డీ ఎస్ యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి ఎస్వి శ్రీకాంత్ పొడపంగి నాగరాజు మాట్లాడుతూ.. ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం దానికి భిన్నంగా పాలన కొనసాగిస్తుంది, ఎన్నికల కు ముందు విద్యారంగానికి అనేక హామీలు ఇచ్చి అధికారం చేపట్టిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం నేడు ప్రభుత్వ విద్యారంగాన్ని పూర్తిగా ధ్వంసం చేస్తూ కార్పొరేట్ ప్రైవేటు విద్యాసంస్థలకు కొమ్ముగాస్తుంది. ఈ విద్యాసంస్థల్లో లక్షల రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్న ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయకపోవడం వలన విద్య పేద, బడుగు, బలహీన వర్గాలకు భారంగా మారింది. అనుమతి లేకుండా నడుపుతున్న పాఠశాలలపై చర్యలు చేపట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించినట్టు విద్యారంగానికి 15% నిధులు కేటాయిస్తామని ప్రకటించిన హామీని తుంగలో తొక్కింది. ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేస్తామని చెప్పి నేడు ప్రభుత్వ విద్యాసంస్థల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడం లేదు విద్యారంగ సమస్యలు పరిష్కారం కోసం చెప్పుకోవడానికి కనీసం విద్యాశాఖ మంత్రిని కూడా నియమించకుండా తన దగ్గర ఉంచుకొని నియంత పాలనను కొనసాగిస్తున్నారు. విద్యార్థులకు రావలసిన ఉపకార వేతనాలు సుమారు




8000 కోట్ల రూపాయలు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్స్, కాస్మోటిక్ చార్జెస్ విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారు. విద్యా సంవత్సరం పూర్తయిన విద్యార్థులు తమ సర్టిఫికెట్స్ తీసుకోవడం కోసం అనేక ఇబ్బందులకు గురవుతున్నారు, తక్షణమే పెండింగ్ లో ఉన్న పీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని తక్షణమే అమలు చేయాలని, సంక్షేమ హాస్టల్లో మౌలిక వసతులు కల్పించాలని, ఖాళీగా ఉన్న డీఈవో, ఎంఈఓ, టీచర్ పోస్టులను భర్తీ చేయాలని గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి, ఫుడ్ పాయిజన్ జరిగి మరణించిన విద్యార్థుల మరణాలపై న్యాయ విచారణ జరిపించి నిందితులను కఠినంగా శిక్షించాలని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు, నూతన జాతీయ విద్య విధానాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసి అమలు చేయొద్దని డిమాండ్ చేశారు. పై సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున విద్యార్థి ఉద్యమాలు నిర్వహిస్తాం, మీ ప్రజాప్రతినిధులను గ్రామాలలో అడ్డుకుంటామని, ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడి ఎస్ యూ జాతీయ నాయకులు పి మహేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బోవనగిరి మధు, జన్నారపు రాజేశ్వర్, డి శ్రీకాంత్, వి సంతోష్, రాష్ట్ర సహాయ కార్యదర్శిలు గౌతమ్ కుమార్, జి మస్తాన్, జె తిరుపతి, జి అజయ్ , డి ప్రణయ్, కే శ్రీనివాస్, కోశాధికారి రాణా ప్రతాప్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రిన్స్, ఎం నాగరాజు, తీగల శ్యామ్, ఝాన్సీ, దీపాలక్ష్మి , గణేష్ , సందీప్, వెంకటేష్, రాజేష్ , మహేష్ , శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# వ్యభిచారానికి అడ్డాగా మారిన నూనెపల్లె ప్రాంతం

**కలెక్టరేట్ కు కూతవేటు దూరంలో వ్యభిచారం**

**అధికార పార్టీ అండతో నూనెపల్లె వాసులను భయపెడుతున్న వ్యభిచార నిర్వాహకురాలు**

**నంద్యాల క్రైమ్ ఆగస్టు 3 (రిపబ్లిక్ న్యూస్) :** పట్టణంలోని నూనెపల్లె ప్రాంతంలో మహిళ వ్యభిచారం నిర్వహిస్తుండడంతో నూనపల్లె ప్రాంత మహిళలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. .జిల్లా కలెక్టర్ కార్యాలయానికి కూతవేటు దూరంలో నూనెపల్లె రైలు కమాన్లు దాటిన తర్వాత బెన్నీ కాంప్లెక్స్ ఎదురుగా సందులో వ్యభిచారం నిర్వహిస్తున్న పోలీసులకు తెలియకపోవడం విడ్డూరంగా అనిపిస్తుంది. నిత్యం వందల మంది నూనెపల్లె శివాలయం నుండి నూనెపల్లె ఓవర్ బ్రిడ్జికి రైలు కమాన్లు దాటి అవతలికి వస్తూ పోతు ఉంటారు. బెన్నీ కాంప్లెక్స్ ఎదురుగా సందులో కేవలం ఒకే ఇండ్లు ఉండటంతో మహిళా నిర్వాహకు రాలికి వ్యభిచారాన్ని నిర్వహించడం ఈజీగా మారింది. దూర ప్రాంతాల నుండి కోచింగ్కు మరియు ఉన్నత విద్యను అభ్యసించడానికి వచ్చిన యువతులను డబ్బు పేరుతో మహిళా నిర్వాహకురాలు లొంగదీసుకుని వ్యభిచారం ఊబిలోకి దింపుతుంది. నూనెపల్లెవాసులు ఎవరైనా పోలీసులకు ఫిర్యాదు చేస్తే అధికార పార్టీ అండ ఉందంటూ ఫిర్యాదు చేసిన వారిని బెదిరింపులకు గురిచేస్తుంది. దీంతో ఫిర్యాదు చేసేవారు లేక వ్యభిచారానికి అడ్డు అదుపు లేకుండా పోయింది .కొందరు విటులు మద్యం సేవించి దుకాణాలలో వ్యాపారం చేస్తున్న మహిళలను పట్టుకోవడానికి ప్రయత్నించడం సామాన్యంగా మారిపోయింది .దీంతో మహిళలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇప్పటికైనా పోలీసులు స్పందించి వ్యభిచారాన్ని అరికట్టి మహిళలకు భద్రత కల్పించాలని నూనెపల్లి వాసులు కోరుతున్నారు



## నంద్యాల ఎస్పీజీ ఉన్నత పాఠశాలలో ఓపెన్ స్కూల్లో తరగతిలో ప్రారంభం



**నంద్యాల నూనెపల్లె, ఆగస్టు 3, (రిపబ్లిక్ న్యూస్):** సార్వత్రిక విద్యాపీఠం 2025-26 సంవత్సరానికి గాను శిక్షణా తరగతులు ఆదివారం నుండి ప్రారంభమయ్యాయి. వీరికి సంవత్సరానికి 30 క్లాసులు నిర్వహించబడుతాయి. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు క్లాసులు నిర్వహించబడుతాయి. తెలుగు మీడియం, ఇంగ్లీషు మీడియం, ఉర్దూ మీడియంలలో క్లాసులు నిర్వహించబడుతాయి.ఆడ్మిషన్ లు ఈ నెల 15 తారీఖు అనగా 15.08.2025 వరకు స్వీకరించబడుతాయి.విద్యార్థులందరూ ఈ అవకాశమును సద్వినియోగం చేసుకోవాలని ఏఐ కోఆర్డినేటర్ యం.ఎఫ్.యస్.జీవలత తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె.హేజల్ , యస్.మహాలక్ష్మి ,.పీటర్ ,.హుస్సేన్ , నూర్జహాన్ పాల్గొన్నారు.

## నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ చేస్తున్న కర్నూలు పోలీసులు.





**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 3)**కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ , శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు , నేరచరిత్ర గలవారికి , చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు.సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.

## లయన్స్ క్లబ్, దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ స్నేహితుల దినోత్సవం

**- ఆపదలో ఆపన్న హస్తం అందించే వాడే నిజమైన నేస్తం: డాక్టర్ రవి కృష్ణ**

**- డాక్టర్ రవి కృష్ణకు స్నేహితుల దినోత్సవ సత్కారం చేసిన లయన్స్ క్లబ్, దివ్యాంగుల సంక్షేమ సంఘం, కళారాధన**



నంద్యాల లయన్స్ క్లబ్ ప్రపంచ స్నేహితుల దినోత్సవంలో కేక్ కట్ చేస్తున్న డాక్టర్ రవి కృష్ణ, లయన్స్ క్లబ్ సభ్యులు.

**నంద్యాల ఆగస్టు 4 (రిపబ్లిక్ న్యూస్) :** ఆదివారం ప్రపంచ స్నేహితుల దినోత్సవం నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆవరణలో, నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సంఘం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేశుల నాగరాజు అధ్యక్షతన లయన్స్ క్లబ్ లో, దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎం.పీ.వి. రమణయ్య అధ్యక్షతన దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో జరిగిన ఈ ఉత్సవాలలో సభ్యులు పరస్పరం ఫ్రెండ్షిప్ డే రిస్ట్ బ్యాండ్ ( స్నేహితుల దినోత్సవ మణికట్టు బ్యాండ్) కట్టుకుని శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ కు, దివ్యాంగుల సంక్షేమ సంఘానికి విశేష సేవలందిస్తున్న డాక్టర్ రవి కృష్ణ ను గజమాల, శాలువలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ ఆపదలో ఆపన్న హస్తం అందించే వారే నిజమైన స్నేహితులని అన్నారు. కుల మత వర్గాలకు అతీతంగా, ధనిక, పేద తేడాలు లేకుండా ఉండే స్వచ్ఛమైన స్నేహం జీవితాంతం నిలుస్తుందన్నారు. గొప్ప స్నేహ బంధానికి శ్రీకృష్ణుడు, కుచేలుడు గొప్ప తార్కాణం గా నిలుస్తారని అన్నారు. లయన్స్ క్లబ్, దివ్యాంగుల సంక్షేమ సంఘం, కళారాధన, క్రీడా సంఘాలు, ఐఎంఏ తరపున సేవా కార్యక్రమాలు ఈ సంస్థల సభ్యుల స్నేహ సహకారంతో నిరంతరం కొనసాగిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు సోమేశుల నాగరాజు, తాతిరెడ్డి భాస్కర రెడ్డి, కోశాధికారి అమిదేల జనార్ధన్, రీజియన్ చైర్మన్ సుధాకర్ రెడ్డి ,జోన్ చైర్మన్ నిజాముద్దీన్, దివ్యాంగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఎంపీ వి రమణయ్య, ఉపాధ్యక్షులు సుబ్బారెడ్డి, కార్యదర్శి రామలింగం, లయన్స్ క్లబ్ సభ్యులు, దివ్యాంగుల సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## అశ్విని సాయి రెసిడెన్సీలో మౌలిక వసతుల కొరతపై వాసుల ఆందోళన

**వెంచర్ ప్రొపరేటర్ జిలానీ భాష మోసంచేశాడని ఆరోపణ**




**కర్నూలు, ప్రతినిధి ఆగస్ట్ 3(రిపబ్లిక్ న్యూస్)** నందనపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న అశ్విని సాయి రెసిడెన్సీలో మౌలిక వసతుల లేకపోవడంపై ఆదివారం కాలనీవాసులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2014లో ఏర్పాటు చేసిన ఈ రెసిడెన్సీలో ప్రస్తుతం 55 కుటుంబాలు నివాసం ఉంటున్నాయని, కానీ కనీస మౌలిక వసతులు కల్పించకపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు.వెంచర్ ప్రొపరేటర్ జిలానీ భాష తమకు గ్రేటర్ కమ్యూనిటీ వెంచర్ గా అన్ని వసతులతో ఏర్పాటు చేస్తానని చెప్పి మోసం చేశాడని వాసులు ఆరోపించారు. కాలనీలో కాంపౌండ్ వాల్, డ్రైనేజ్ వ్యవస్థ, వీధిలైట్లు లేవని, పాములు, తేళ్లు రావడం, దొంగతనాలు జరుగడం వంటి సమస్యలు ఎదురవుతున్నాయని వాపోయారు.“జిలానీ భాషను అభివృద్ధిపై ప్రశ్నిస్తే పోలీస్ కేసులు పెడుతున్నాడు. కోట్ల రూపాయలకు ప్లాట్లు అమ్ముకొని మౌలిక వసతులు కల్పించకపోవడం దారుణం. ఇప్పటికే ఎన్నోసార్లు స్థానిక అధికారులను సంప్రదించినా ఫలితం లేదు” అని వాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు.జిలానీ భాషపై చర్యలు తీసుకొని, తమకు న్యాయం చేయాలని కోరుతూ ప్రభుత్వం జోక్యం చేయాలని డిమాండ్ చేశారు. రెసిడెన్సీని మున్సిపాలిటీ పరిధిలో విలీనం చేసి తగిన అభివృద్ధి చర్యలు తీసుకోవాలని వాసులు కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు గౌరీ, మాధసి ప్రేమ్ కుమార్, వి. సుబ్బా రెడ్డి, శంకర్ రెడ్డి, సాయిబాబా, మనోహర్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# కరువు సీమపై ఆలోచన పరుల వేదిక

**నంద్యాల ఆగస్టు 4( రిపబ్లిక్ న్యూస్) :** కరువు సీమకు సాగు, త్రాగు నీరిచ్చి ప్రజల జీవితాలలో వెలుగులు నింపడానికై నాలుగు దశాబ్దాల కిందట మొదలైన తెలుగుగంగ, గాలేరు - నగరి, హంద్రీ - నీవా ప్రాజెక్టులు నేటికీ పూర్తి కాకపోవడం, పంట కాలువలు లేకపోవడం వలన రాయలసీమ ప్రాజెక్టుల కింద వున్న లక్షలాది ఎకరాలకు నేటికీ సాగునీరు అందకపోవడంలో వున్న వైఫల్యాలను, వాస్తవ పరిస్థితి ప్రపంచానికి తెలుపడానికై “ ఆలోచనపరుల వేదిక “ నాయకులు విశ్రాంత ఐపియస్ అధికారి ఏ.బి. వెంకటేశ్వరరావు నేతృత్వంలో రైతు సేవా సంస్థ అధ్యక్షులు అక్కినేని భవానీప్రసాద్, సాగునీటి రంగ విశ్లేషకులు తుంగ లక్ష్మినారాయణ, సామాజికవేత్త జొన్నలగడ్డ రామారావు గార్లు రాయలసీమ ప్రాజెక్టుల సందర్శనకు వస్తున్నారని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి ప్రకటించారు.ఆదివారం నంద్యాల సమితి కార్యాలయంలో దశరథరామిరెడ్డి మాట్లాడుతూ..తుంగభద్ర, శ్రీశైలం ప్రాజెక్టులకు సాధారణంగా కంటే నెలరోజుల ముందే వరదలు వచ్చినప్పటికీ రాయలసీమ ప్రాజెక్టులకు నీటిని విడుదల చేయకుండా, తుంగభద్ర డ్యాంకు వచ్చిన వరదలను తుంగభద్ర నదికి, శ్రీశైలం ప్రాజెక్టులకు వరదలు వచ్చిన నీటిని విద్యుత్ ఉత్పత్తి పేరుతో నాగార్జునసాగర్కు తరలిస్తుండటంతో ఈ నేపథ్యంలో నీటిని తుంగభద్ర ఎగువ, దిగువ కాలువలకు , కేసి కెనాల్ నీటిని విడుదల చేయాలని, పోతిరెడ్డిపాడు ద్వారా గాలేరునగరి, ఎస్ ఆర్ బి సి, తెలుగు గంగ ప్రాజెక్టులకు నీటి విడుదల చేయాలని, మల్యాల ద్వారా హంద్రీనీవాకు నీటిని విడుదల చేయాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి, వివిధ ప్రజా సంఘాలు మరియు సి పి ఐ పార్టీతో కలసి పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించింది. దీనికి స్పందించి నీటి విడుదలను తక్షణమే చేపట్టిన పాలకులు పూర్తిస్థాయిలో రాయలసీమ ప్రాజెక్టులకు నీటిని విడుదల చేయని పరిస్థితి నేటికీ కొనసాగుతూనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుండి నుండి 44 వేల క్యూసెక్కుల నీటిని తీసుకుని పోవడానికి అవసరమైన శ్రీశైలం కుడి ప్రధాన కాలువ, బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్



నిర్మాణం జరిగినప్పటికీ రాయలసీమ ప్రాజెక్టులకు కేవలం 12 నుండి 15 వేల వేల క్యూసెక్కుల నీటిని కూడా రాయలసీమ పొందడం లేదని అయితే పోతిరెడ్డిపాడు నుండి విడుదల చేస్తున్న 35000 వేల క్యూసెక్కులలో 20 వేల క్యూసెక్కుల నీరు కుందూ నది ద్వారా నెల్లూరు వైపు సముద్రాన్ని చేరడానికి ఉరకలు వేస్తున్నాయని అన్నారు.వాస్తవ పరిస్థితి ఈ విధంగా ఉంటే పాలకులు మా గొప్పతనంతోనే ఒక నెలరోజుల ముందే నీటిని విడుదల చేసాం.. రాయలసీమలో ప్రతి ఎకరాకు నీళ్లు ఇస్తున్నాం అనే ప్రకటన ఆర్భాటం ఒకవైపు, పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా లక్ష క్యూసెక్కుల నీటిని రాయలసీమకు తరలిస్తూ శ్రీశైలం రిజర్వాయర్ అంతా ఖాళీ చేస్తున్నారన్న తెలంగాణ నుండి అవాస్తవ ప్రకటనలతో రాయలసీమను దోషిగా చూపుతూ తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రకృతి కనికరించి కృష్ణా తుంగభద్ర జలాలు రాయలసీమ ముంగిట చేరినా రాయలసీమ హక్కును నీటిని పొందలేకపోతోంది.. ఈ నీటిని రాయలసీమ ప్రాజెక్టులకు అందించడానికి అవసరమైన డిస్ట్రిబ్యూటరీ వ్యవస్థను అభివృద్ధి చేయాల్సిన ప్రభుత్వం మాటలతో కాలం వెళ్లబోస్తోంది. అటు తెలంగాణలో నీళ్ల చుట్టూ భావోద్వేగాలు రెచ్చగొట్టి రాజకీయ భవిష్యత్తు కోసం రాజకీయ పార్టీలు తహతలాడుతున్నాయని మండిపడ్డారు. ఈ నేపథ్యంలో వాస్తవ పరిస్థితులు ఏమిటో తెలుసుకొని, ప్రాజెక్టుల నిర్వహణ, నిర్మాణం ప్రజల సంక్షేమం కోసమే చేపట్టేలాగా పాలకులపై ఒత్తిడి పెంచే దిశగా ఆగస్టు 5 , 6 వ తేదీలలో ముచ్చుమర్రి, మల్యాల ఎత్తిపోతల పథకాలను, పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్, బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్, వెలుగోడు రిజర్వాయర్, గోరకల్లు, అలగనూరు, సుంకేసుల బ్యారేజ్ ల సందర్శన కార్యక్రమం, ఆరవ తేదీ మూడు గంటలకు ఎస్ టి యు భవన్ కర్నూలు లో పత్రిక విలేకరుల సమావేశాన్ని “ఆలోచనపరుల వేదిక” ఏర్పాటు చేసిందని తెలిపారు.విశ్రాంత ఐపీఎస్ ఉన్నతాధికారి ఏ బి వెంకటేశ్వరరావు, రైతు సేవా సంస్థ అధ్యక్షులు అక్కినేని భవాని ప్రసాద్, సాగునీటి రంగ విశ్లేషకులు తుంగ లక్ష్మీనారాయణ, సామాజికవేత్త జొన్నలగడ్డ రామారావు, సిపిఐ నాయకులు రామచంద్రయ్య తదితర ప్రజా సంఘాల నాయకులు పాల్గొనే ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాలు, రాజకీయాలకు అతీతంగా వ్యక్తులు పాల్గొనాలని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ, అలాగే పాత్రికేయ మిత్రులు కూడా ఈ కార్యక్రమాలలో పాల్గొనవలసినదిగా దశరథరామిరెడ్డి విజ్ఞప్తి చేసారు.ఈ కార్యక్రమంలో సమితి ఉపాధ్యక్షులు వై.యన్.రెడ్డి, ఏరువ రామచంద్రారెడ్డి, కార్యవర్గ సభ్యులు చెరుకూరి వెంకటేశ్వరనాయుడు, నిట్టూరు సుధాకర్ రావు, న్యాయవాది అసదుల్లా, భాస్కర్ రెడ్డి, కొమ్మా శ్రీహరి, రాఘవేంద్ర గౌడ్, మహమ్మద్ పర్వేజ్, పట్నం రాముడు, జానో జాగో నాయకులు మహబూబ్ భాష తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలులో స్కానింగ్ సెంటర్ల బాగోతం బయటపడింది

**ఆడ శిశువులపై అమానుష ప్రయోగాలు- గర్భసంచి ఖాళీ చేస్తున్న రాక్షసులు**

**కర్నూలు ప్రతినిధి ఆగస్టు 3 (రిపబ్లిక్ న్యూస్)** లింగ నిర్ధారణతో పాటు అక్రమ గర్భసంచుల తొలగింపులకు కర్నూలు కేంద్రంగా మారుతోంది. రక్ష హాస్పిటల్ బస్టాండ్ సమీపంలోని నాలుగో అంతస్తులో స్కానింగ్ సెంటర్ను నడుపుతున్న రక్ష ఆసుపత్రిలో ఆడ శిశువులను గుర్తించి అబార్షన్కు పురిగొలుస్తున్నారన్న ఆరోపణలు వెలుగుచూస్తున్నాయి.రక్షా ఆసుపత్రిలో యథేచ్ఛగా లింగ నిర్ధారణ పరీక్షలు కొనసాగుతున్నాయి. ఇటువంటి పరీక్షలపై నిషేధం ఉన్నప్పటికీ అక్కడ వైద్యులు మానవత్వాన్ని పక్కనబెట్టి వాణిజ్య ధోరణిలో నడుస్తున్న వైనం కరుణాజనకంగా మారింది.నందికొట్కూరు మండలంలో తాజాగా జరిగిన ఘటనతో ఈ ముఠా కార్యకలాపాలు మరింత బహిర్గతమయ్యాయి. ఇప్పటికే ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారని భార్యపై ఒత్తిడి తెచ్చిన లోకేశ్




అనే వ్యక్తి%ొ% ఆరు నెలల గర్భంతో ఉన్న తన భార్యకు అబార్షన్ చేయించాడు. %RMP% డాక్టర్ చేతిలో నిర్వహించిన ఈ అబార్షన్ వికటించి గర్భిణి ప్రాణాలు కోల్పోయింది.తన కుమార్తె మృతి చెందడంతో మృతురాలి తల్లి, చెల్లి నందికొట్కూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన పోలీసులు కేసు నమోదు చేసి, మృతురాలి భర్త లోకేష్ను అదుపులోకి తీసుకున్నారు. అప్పటి నుంచే పరారీలో ఉన్న %=వీా% డాక్టర్ కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.అవిహిత స్కానింగ్లు, అక్రమ అబార్షన్లపై అధికారులు కఠినంగా స్పందించాలని, ఇలాంటి ఘోరాలను అరికట్టేందుకు ప్రత్యేక దర్యాప్తు నిర్వహించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com